

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను

శ్రీచక్ర




ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509



సంపుటి 10 | సంచిక 58 | కర్నూలు | శనివారం 22 మార్చి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్


### భోగాపురం విమానాశ్రయానికి కనెక్టివిటీ
### అవసరమైన మేర రోడ్ల విస్తరణ
### నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి
### విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ సమీక్ష



అమరావతి,మార్చి21(శ్రీచక్ర) నాలుగు నెలల్లో విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు.ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో శుక్రవారం మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్షించారు. అధికారులు కూడా ఇందులో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మే నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ఎ÷-లాన్‌పై సమీక్షించినట్లు తెలిపారు. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు- తెలిపారు. విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించామన్నారు. టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయని.. విశాఖలో 600కు పైగా టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నట్లు- చెప్పారు. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు- చేస్తామన్నారు. వైకాపా హయాంలో మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగిందని మంత్రి తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ-, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు. ఫైనల్ చేసిన మాస్టర్ ఎ÷-లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు- చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ఎ÷-లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీ-డీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్‌లో తీసుకువచ్చిన సంస్కరణల అమలు, మరిన్ని మార్పులపై మంత్రి నారాయణ చర్చించారు. భవన నిర్మాణాలకు అనుమతులను మరింత సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత, క్రెడాయ్, నరెడ్కో, ఎల్టీపీ అసోసియేషన్‌ల ప్రతినిధులు హాజరయ్యారు. భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధనలు సరళతరం చేసేలా చర్చించినట్లు- మంత్రి నారాయణ తెలిపారు. ఇటీవల తీసుకువచ్చిన సంస్కరణలను పగడ్బందీగా అమలు చేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ చేశారు. వైజాగ్ అభివృద్ధిపై సమీక్షలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. గతంలో ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేశారని అన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ మళ్లీ రూపొందించే ఆలోచన చేశామని చెప్పారు. నాలుగు నెలల్లో మాస్టర్ ఎ÷-లాన్ పక్కగా ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. 22ఏ భూములు, తాగు నీటి సమస్యలు, బీచ్ క్యారిడర్, ఇలా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. చాలా కాలంగా అనకాపల్లి, గాజువాక భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటి పరిష్కారానికి మంత్రి నారాయణ ఆమోదం తెలిపారని కొణతాల రామకృష్ణ అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేయడం మంచిదేనని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కొన్ని రోడ్లకు పక్కన చిన్న చిన్న స్థలాలు ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వీటికి సంబంధించి ఇబ్బందులు లేకుండా చూడమని మంత్రి నారాయణను కోరామని అన్నారు. అధికారులు మారడం వల్ల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మాస్టర్ ఎ÷-లాన్‌పై సమీక్ష విస్తృతంగా చేయాలని చెప్పామని పల్లా శ్రీనివాసరావు అన్నారు. విజన్ 2047పై ఫోకస్ పెట్టినట్లు-గానే వైజాగ్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖా చాలా కీలకమని అన్నారు. వైజాగ్ మాస్టర్ ఎ÷-లాన్‌లో కొన్ని లొసుగులు ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ సెట్ రైట్ చేయాలని కోరామన్నారు. వీఎంఆర్డీఏ నుంచి కార్పొరేట్ ఆస్పత్రికి భూములు ఇచ్చి పదిశాతం వరకు ఉచిత వైద్యం చేయాలని చెప్పామని.. అది జరగడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

# నారా దేవాన్ష్ పుట్టినరోజు

### శ్రీవారిని దర్శించుకున్న నారా కుటుంబం



తిరుమల,మార్చి21(శ్రీచక్ర) : టీడీపీ అధినేత చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు.. సందర్భంగా నారా కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. నారా లోకేష్, భువనేశ్వరి, బ్రహ్మణి, దేవాన్ష్ శ్రీవారి సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాన్ష్ ప్రతి పుట్టిన రోజున తిరుమలలో ఒక్కరోజు అన్న వితరణకు అయ్యే ఖర్చు టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు లోకేష్ విరాళమిచ్చారు. ఉదయం అన్నప్రసాద సముదాయంలో యాత్రికులకు అల్పాహారాన్ని వడ్డించారు. శుక్రవారం ఉదయం చంద్రబాబు కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబసభ్యులతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవాన్ష్ కూడా భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాదాలకు ఒకరోజు అయ్యే ఖర్చును టీటీడీ అన్నదాన ట్రస్ట్‌కు చంద్రబాబు విరాళంగా అందజేశారు. కాగా దేవాన్ష్ బర్త్ డే సందర్భంగా ప్రతి ఏడాది తిరుమలలో ఒక్క రోజు అన్నదానానికి అయ్యే ఖర్చును చంద్రబాబు కుటుంబం విరాళంగా అందజేస్తున్న సంగతి తెలిసిందే.

# రణరంగంగా కర్ణాటక అసెంబ్లీ..

### ముస్లిం కోటా బిల్లు ప్రతులను చించి స్పీకర్‌పై వేసిన ప్రతిపక్షాలు



న్యూఢిల్లీ: హనీ ట్రాప్ వ్యవహారం కర్ణాటక అసెంబ్లీని కుదిపేసింది. కేంద్ర మంత్రులతో సహా దాదాపు 48 మంది రాజకీయ నాయకులు హనీ ట్రాప్‌లో చిక్కుకున్నట్టు కర్ణాటక సహకార శాఖ మంత్రి రాజన్న గురువారం రాష్ట్ర అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ సమస్య ఏ ఒక్క రాజకీయ పార్టీకో పరిమితం కాదని, దీనిపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ విషయాన్ని నేడు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష బీజేపీ నేతలు లేవనెత్తారు. హనీట్రాప్ వ్యవహారంపై చర్చకు పట్టుబడ్డారు. అయితే, ఇవేవీ పట్టించుకోకుండా కర్ణాటక ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును అసెంబ్లీలో స్పీకర్ పాస్ చేశారు.దీంతో సభ రణరంగంగా మారింది. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. తమ చేతుల్లోని ముస్లిం కోటా బిల్లు ప్రతులను చించి స్పీకర్‌పై వేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వ టెండర్లలో ముస్లిం కాంట్రాక్టర్ల కు నాలుగు శాతం కోటా ఇచ్చేందుకు ప్రభుత్వం చట్టం తెచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఈ బిల్లును బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై కోర్టుకు వెళ్తామని చెబుతోంది.ప్రభుత్వ టెండర్లలో ముస్లిం కాంట్రాక్టర్ల కు నాలుగు శాతం కోటా ఇచ్చేందుకు కర్ణాటక సర్కారు నిర్ణయం తీసుకున్నది. ఇందుకోసం రూపొందించిన బిల్లుకు గత వారం రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

# బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

### వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్
### ఇంధనశక్తిలో స్వాలంబనకు నిదర్శనమన్న మోడీ

న్యూఢిల్లీ,మార్చి21 (శ్రీచక్ర) : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో100 కోట్ల టన్నుల మైలురాయినిభారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్రమోడీశుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు.



అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం.

# ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

### చారిత్రక నిర్ణయమని మందకృష్ణ అభినందన

అమరావతి,మార్చి21(శ్రీచక్ర) : ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయడం చారిత్రక విజయమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఏకగ్రీవ తీర్మానంలో చంద్రబాబుదే కీలక పాత్ర అన్నారు. 1997-98లో తొలిసారి తీర్మానం ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈ విజయం 30 ఏళ్ల పోరాటంలో అమరులైన వారికి అంకితం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మా ఉద్యమంలో న్యాయం ఉందనేందుకు ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనం. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా చంద్రబాబు న్యాయం వైపే నిలబడ్డారు. ఇచ్చిన మాట కోసం ఆయన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 1996లో మహాసభకు వచ్చి ఎస్సీ వర్గీకరణకు తొలిసారి హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషిచేశారు. చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకొని 1997లో పాదయాత్ర ప్రారంభించా. మోదీ, అమిత్ షా, వెంకయ్య, కిషన్ రెడ్డి.. మాకు అండగా నిలిచారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ పవన్ కల్యాణ్ కూడా మద్దతు ఇచ్చారు. జగన్ అధికారంలో ఉంటే గనక ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లం కాదు. కనీసం వినతిపత్రం ఇచ్చేందుకూ జగన్ మాకు అనుమతి ఇవ్వలేదు. ఎస్సీ వర్గీకరణపై తమ అభిప్రాయాన్ని వైకాపా ఇంకా చెప్పలేదు. చంద్రబాబు చతురత వల్లే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు సామాజిక న్యాయం చేశారని కొనియాడారు.

# ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు

### పరీక్ష కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విజయవాడ,మార్చి21((శ్రీచక్ర) : జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగుతున్నాయని, పొరపాట్లకు తావులేకుండా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ సూర్యారావుపేటలోని కర్నాటి రామ్మోహన్‌రావు మునిసిపల్ ఉన్నతపాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందీ లేకుండా విద్యార్థులు పరీక్ష రాసేందుకు పాఠశాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో తాగునీటికి , ఇతర వసతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

# పోసానికి గుంటూరు కోర్టు బెయిల్

### నేడు విడుదలయ్యే అవకాశం

గుంటూరు,మార్చి21(శ్రీచక్ర) : వైసీపీ నేత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి ఊరట లభించింది. పోసానికి గుంటూరు సీఐడీ కోర్టు బెయిల్ మంజూరుచేసింది. చంద్రబాబు, పవన్, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో పోసాని అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో జ్యూడిషియల్ రిమాండ్‌లోఉన్నారు. ఈనెల 23 వరకు రిమాండ్ విధించారు. అలాగే ఈ కేసులో పోసానిని సీఐడీ అధికారులు ఒకరోజు పాటు- కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ విచారణ అనంతరం కూడా మరోసారి కస్టడీకి తీసుకునేందుకు సీఐడీ అధికారులు ప్రయత్నించారు. అయితే ఈలోపే పోసానికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.గతంలో పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు వైసీపీ నేత మూడు సార్లు అరెస్ట్ అయి రిమాండ్ విధించగా.. మూడు సార్లు కూడా ఆయనకు బెయిల్ లభించింది. జైలు నుంచి బయటకు వస్తారని అందరూ భావించినప్పటికీ అనూహ్యంగా సీఐడీ పీటీ వారెంట్ వేసి పోసానిని అదుపులోకి తీసుకునిగుంటూరుకోర్టులో హాజరుపర్చారు. కోర్టు ఆయనకు ఈనెల 23 వరకు రిమాండ్ విధించింది.



# సంపాదకీయం

## దక్షిణాధిపథ్య రాజకీయం !

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేయలన్నది బిజెపి ఆశ..దాన్ని డ్డుకోవా లన్నది డిఎంకె తదిర ప్రాంతీయ పార్టీల వ్యూహం. అందుకే తొలుత హిందీ వ్యతిరేకతతో మొదలైన యుద్ధం ఇప్పుడు డీ లిమిటేషన్ వ్యవహారం తెరపైరకి తెచ్చారు. నిజానికి డీ లిమిటేషన్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. అయితే రాజకీయం కనుక రచ్చ చేయాలన్నదే రాకీయ పార్టీల లక్ష్యం. మొన్న పార్లమెంట్ ఎన్నిల్లో బిజెపి కోరుకున్న 400 మార్కును దాటలేక పోయారు. దీంతో కొత్త వ్యూహాలను అమలు చేసేందుకు సిద్ధం అవుతారని అందరికీ తెలుసు. బిజెపిని అధికారం నుంచి తొలగించకుండా పక్కాగా ప్లాన్ చేయడమెలా అన్నది మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. తెలంగాణలో 17 సీట్ల కోసం పోటీపడి 8సీట్లు సాధించారు. ఇదే తరహాలో మిగతా రాష్ట్రాల్లోనూ గెలవాల్సి ఉంది. ఒడిషాలో అధికారం చేపట్టారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో పట్టు సాధించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాదిని గుప్పిట పెట్టుకోవాలని పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దారికొచ్చారు. మోడీని, ఆయన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నారు. ఇలా కొందరు నేతలతో బిజెపిని పొగిడించుకోవడం కూడా ఓ ఎత్తుగడే. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేసినా ఫలితం దక్కలేదు. అయితే అన్నామలై అక్కడ గట్టిగానే పోరాడుతున్నారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గత అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. కర్ణాటక అపజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో 8 స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. దక్షిణాదిలో విస్తరించాలన్న ఆకాంక్ష బీజేపీకి, మోదీకి అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. తమిళనాట చెలరేగుతున్న నిరసలు, ఉద్యమాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. హిందీ వ్యతిరేకతను ప్రజలే ఛీత్కరించుకునేలా చేస్తున్నారు. డీలిమిటేషన్ కారణంగా ఉత్తరాదిలో మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు డిఎంకు తదితర పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు, సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత పట్టు నిలుపుకుంది. పవన్ కళ్యాణ్ పేరుకు జనసేనానిగా ఉన్నా, ఆయన ఆశలు,ఆశయాలు బిజెపితో పెనవేసుకుంటున్నాయి. ఆయన వీరికి తురుపుముక్కగా ఉంటారనడం లో సందేహం లేదు. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పెరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో పాగా కోసం బిజెపి అహరహరం అందుకే కృషి చేస్తోంది.

# జిల్లా కోర్టుల్లో "మధ్యవర్తిత్వం" కేంద్రాలు ఏర్పాటు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి






కర్నూలు లీగల్, మార్చి 21 (శ్రీ చక్ర): సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం అన్ని జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం కేంద్రాలు ప్రవేశ పెట్టాలని తీర్మానించిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అధ్యక్షులు జి. కబర్ది తెలిపారు. జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో న్యాయవాదులకు జరిగిన శిక్షణ కార్యక్రమము ముగింపు కార్యక్రమానికి ముఖ్య అధితిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కభర్ది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి 21 వరకు మధ్యవర్తిత్వంలను యే విధంగా చేయాలి అని న్యాయవాదులకు అవగాహన కల్పించమన్నారు. కేరళ నుండి వచ్చిన మధ్యవర్తిత్వం శిక్షణ సిబ్బంది సురేష్, జ్యోతి గోపినాథన్ మీడియేషన్ పై న్యాయవాదులకు శిక్షణ ఇచ్చారు. న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీనివల్ల కోర్ట్ లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమములో కర్నూలు, నంద్యాల జిల్లాల న్యాయవాదులు, సామాజిక సేవ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 99.27 శాతం సిమెంట్ రోడ్లు నిర్మాణం పూర్తి

## – జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




భీమవరం మార్చి 21 (శ్రీ చక్ర )×జిల్లాలోని అన్ని మండలాల్లో 55.37 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు పనులు ప్రారంభించి, నేటికి 53.54 కిలోమీటర్లు సిమెంట్ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేసి 99.27 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.రాష్ట్ర సచివాలయం నుండి శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు సిమెంట్ రోడ్లు, గోకుల్ షెడ్లు, ఫారం పాండ్స్ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డ్వామా పి.డి డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కొణిదెల పవన కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో భాగంగా 57.91 లక్షల కుటుంబాలకు 97.42 లక్షల మంది ఉపాధి కూలీలకు పని కల్పించామన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపాధి కూలీలు ఉదయం తొందరగా పని ప్రదేశాలకు హాజరై ఉదయం 11.00 గం.ల లోపు పని ముగించాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రత వలన పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు త్రాగునీరు, షెడ్లు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు మూడువేల 346 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లను పూర్తి చేశామన్నారు. మార్చి నెలాఖరు నాటికి వివిధ దశలలో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధించిన అధికారులతో కలసి పాల్గొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అన్ని మండలాల్లో కలిపి 55.37 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు పనులు మొదలుపెట్టి ఇప్పటివరకు 53.54 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు నిర్మించి 99.27 శాతం పనులును పూర్తి చేసి రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉండటంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సిమెంట్ రోడ్లు మిగిలి ఉన్న కొద్దిపాటి పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని అన్నారు. ఉపాధి హామీ పనుల్లో ఈరోజు వరకు ఒక లక్ష 1,977 కుటుంబాలకు చెందిన ఒక లక్ష 46,780 మందికి 36 లక్షల 45,149 పని దినాలు కల్పించగా 3,397 కుటుంబాలకు వంద రోజులు పని కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 950 గోకుల్ షెడ్లు మంజూరు అయి పనులు చేపట్టగా ఇప్పటివరకు 354 గోకుల్ షెడ్లు పనులు పూర్తి పూర్తి అయ్యాయన్నారు. 556 గోకుల్ షెడ్లు పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. వివిధ దశలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ డా. కె సి హెచ్ అప్పారావు, పంచాయతీరాజ్ ఎస్ఇ కె.శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ బి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నుంచి తెల్లరేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం



హైదరాబాద్,మార్చి21 రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం

హైదరాబాద్,మార్చి21 అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మచ్చబోల్లారంకు చెందిన ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం అయ్యారు. తమ కుమార్తెలు రెండు రోజుల నుంచి కనబడడం లేదని బాలికల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. బాలికల పేరెంట్స్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇన్ స్టా గ్రామ్‌లో పరిచయమైన ఇద్దరు యువకులు బాలికలిద్దరితో కలసి ఓయో రూమ్‌లో గడిపినట్లు పోలీసులు గుర్తించారు. ఒకరు ఈసీఐఎల్, మరొకరు దమ్మాయి గూడకు చెందిన వారిగా సమాచారం. కిడ్నాప్, పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు ఈ నెల 11న హైదరాబాద్‌కు చెందిన 17 ఏళ్ల బాలిక తనకు పరిచయమున్న 45 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తితో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కొద్ది రోజులకు పోలీసులు వెతికి పట్టుకున్నారు. భరోసా సెంటర్?కు తరలించి విచారించడంతో బాలిక ప్రెగ్నెంట్ అని తేలింది. నిందితుడిపై పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్) కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు. అనంతరం బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

ఈ తరహా కేసులు గణనీయంగా పెరుగుతుండడం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. తెలిసీ తెలియని వయసులో ప్రేమ పేరుతో ఆడపిల్లలు తల్లిదండ్రులకు దూరమవుతున్నారు. వీరిలో చాలా మందిని పోలీసులే గుర్తిస్తున్నారు. మరికొందరు వారంతటవారే ఇంటికి వచ్చేస్తున్నారు. మరికొంతమంది అయితే తిరిగి రావడానికి భయపడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు ప్రతి రోజూ వార్తల్లో చూస్తున్నాం. యువతులు తమకు సన్నిహితంగా మెలిగే వారితో ఆకర్షణకు లోనవడం.. ప్రేమ పేరుతో ఇంటి నుంచి వెళ్లిపోతున్నారు

# విద్యార్థులకు "పోక్సో యాక్ట్" పై న్యాయ విజ్ఞాన సదస్సు






కర్నూలు లీగల్, మార్చి 21 (శ్రీ చక్ర): న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం డిన్నదేవర పాడు గ్రామములోని ప్రభుత్వ హైస్కూల్ లో "పోక్సో యాక్ట్" పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టీ. జోష్నా దేవి హాజరై మాట్లాడుతు పిల్లలకు "పోక్సో యాక్ట్" పై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా ఈ పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ పోక్సో కేసులను త్వరిత గతిన పరిష్కరించేనీదుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు. ఈ సదస్సులో కర్నూలు రూరల్ ఎస్. ఐ. ఎం. నరేష్ , హెడ్ మాస్టర్ ఎస్. ఎం. డి. యాషిన్, టీచర్స్ చంద్ర శేఖర్ రెడ్డి, అన్నపూర్ణ, విద్య కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగస్వామ్యం కావాలి

## -ఎన్నికల ఎలెక్టోరల్ అధికారిణి అనురాధ



మంత్రాలయం, మార్చి 21(శ్రీచక్ర) : ఓటర్ జాబితా ప్రక్షాళన లో రాజకీయ పార్టీలు కూడా భాగస్వామ్యం కావాలని ఎన్నికల ఎలెక్టోరల్ అధికారిణి అనురాధ కోరారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ఓటర్ జాబితాను పరిశీలించి బిఎల్వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి మృతి చెందిన వారిని తొలగించాలని కోరారు. అలాగే 18 ఏళ్ల పైబడిన యువతి యువకుల ను జాబితాలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తప్పొప్పులను సరిదిద్దే దిశగా అడుగులు వేయాలన్నారు. రెండు పేర్లు ఉన్న వాటిలో ఒకటి తొలగించాలని ప్రస్తుతం ఉన్న ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే పార్టీల నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.ఆధార్ కార్డు తో ఓటరు కార్డు ను అనుసంధానం చేస్తే బాగుంటుందని వివిధ పార్టీ నాయకులు అమె దృష్టి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో మంత్రాలయం తహసీల్దార్ రవి, కోసిగి తహసీల్దార్ రుద్రగౌడు, పెద్దకడబూరు తహసీల్దార్ గీతాప్రియదర్శిని, కౌతాళం తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డి, మంత్రాలయం ఉప తహసీల్దార్ గురురాజ రావు, వైసిపి , టిడిపి నాయకులు ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సు



కర్నూలు లీగల్, మార్చి 21 (శ్రీ చక్ర): న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు చాప్టర్ -5 మహిళలు ఓ పిల్లలపై ఃఔా నేరాలు, ఖూఅూా చట్టం గురించి, ఒంఆఅూ మొదలైనవాటి గురించి అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని అన్నారు. పోక్సో కేసులను త్వరిత గతిన పరిష్కరించేనీదుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు. ఈ సదస్సు లో న్యాయవాది శివరాం, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కర్నూలు నగరంలో కాశపోగు సంజన్న హత్య కేసులో 5 మంది ముద్దాయిలు అరెస్టు

×హత్య కేసుకు ఉపయోగించిన ఆయుధాలు, కార్లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం
×రౌడీ షీటర్లపై నిఘా పెంచాం.
×రెండు కుటుంబాల మధ్య గొడవలే ఈ హత్యకు కారణం
× కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, మార్చి 21 (శ్రీచక్ర): కర్నూలు పట్టణంలో ఈనెల 14వ తేదీ శరీన్ నగర్ లో జరిగిన కాశపోగు సంజన్న హత్య కేసులో ఐదుగురు నిందితులను కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో విలేకరుల సమావేశం నిర్వహించి నిందితుల వివరాలు వెల్లడించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రెండు కుటుంబాల మధ్య తరచూ ఘర్షణలు జరిగాయన్నారు. హత్య కేసులోని నిందితులను ప్రాథమికంగా అరెస్ట్ చేశాం,మిగితా ఆధారాలు సేకరించి ఎవరైనా ఉంటే వారిని కూడా అరెస్ట్ చేస్తామన్నారు. ప్రతి ఆదివారం క్రైమ్ హిస్టరీ ఉన్న వారిని పోలీసు స్టేషన్లకు పిలిపించి విచారిస్తున్నామన్నారు. రౌడీ షీటర్లపై నిఘా పెంచామన్నారు. వివరాలు ఈ నెల 14 వ తేదీన రాత్రి సుమారు 09.30 గంటల ప్రాంతంలో కర్నూల్ టౌన్ శరీన్ నగర్ , అల్లి పీర వీర స్వామి భజన మందిరంలో భజన ముగించుకొని బయటకు వస్తున్న కాశపోగు సంజన్న( వయస్సు, 60 సంవత్సరాలు, తండ్రి .రాజన్న) పై అదే ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ వడ్డే ఆంజనేయులు అతని కుమారులు, అనుచరులు మరియు మరి కొంతమంది కత్తులు, పిడిబాకులు, కోడవాళ్ళతో దాడి చేసి చంపినారు. కాశపోగు సంజన్న ( 30 వ వార్డు కార్పోరేటర్ జయరాముడు యొక్క తండ్రి) తెలుగు దేశం పార్టీ నాయకుడు. జయరాముడు ఫిర్యాదు పై కర్నూల్ నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 95/ 2025 నందు వడ్డే ఆంజనేయులు ఏ ఆంజి అతని ముగ్గురు కుమారులు, అతని భార్య మరియు కొంతమంది పై మరి కొంతమందిపై దాడి హత్య మరియు ఎస్సీ ఎస్టీ అత్యాచారాలు చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు అధికారిగా మహిళా పిఎస్ డిఎస్పి కె. శ్రీనివాసచారికి అప్పగించడమైనది. దర్యాప్తులో సాంకేతిక ఉపకరణాలను ఉపయోగించుకొని, ముద్దాయిల కదలికలు మరియు వారు వాడిన వాహనాలను సీసీటీవీ ల ద్వారా కనుగొని, ఈ దినము అనగా ఈ నెల వ తేదీ 07.30 గంటలకు కాదాంబరి టౌన్ షిప్ వద్ద నిర్జన ప్రదేశంలో1) వడ్డే ఆంజనేయులు (52), అతని ముగ్గురు కొడుకులు ,2) వడ్డే శివ కుమార్ (20) ,3) వడ్డే తులసి (23), 4) రేవంత్ (22), 5) (వారి అనుచరుడు) మాల అశోక్(30) లను అరెస్టు చేయడమైనది, వీరందరిది కర్నూలు టౌన్, శరీన్ నగర్. వారి వద్ద నుండి హత్యకు వాడిన వేట కొడవళ్ళు, పిడిబాకు, రక్తపు మరకలు గల బట్టలు, సెల్ ఫోన్లు, కర్రలు హత్యా సమయంలో వాడిన కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముద్దాయిలను సత్వరముగా కోర్టు ముందు హాజరు పరిచి, విచారణ వేగవంతం చేసి కఠినముగా శిక్ష పడేటట్లు చేయవలెనని జిల్లా ఎస్పీ శ్రీ .విక్రాంత్ పాటిల్ గారు పోలీసు అధికారులను ఆదేశించారు. పై హత్యకు వడ్డే ఆంజనేయులు మరియు మృతుడు సంజన కుటుంబ సభ్యులు మధ్య ఉన్న వారి పాత కక్షలు, వార్డులో ఆధిపత్య పోరు కారణమైనట్లుగా దర్యాప్తులో వెలుగు చూసిందన్నారు. పై కేసులో చాకచక్యంతో వేగంగా కేసును చేధించి త్వరగా ముద్దాయిలను అరెస్టు చేసిన దర్యాప్తు అధికారి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ కె.శ్రీనివాసచారిని, కర్నూల్ ఎస్డీపీఓ , శ్రీ,జె. బాబు ప్రసాద్ ని, కర్నూల్ నాల్గవ పట్టణ సీఐ మధుసూదన్ గౌడ్, కర్నూల్ 3 టౌన్ సిఐ శేషయ్య, కర్నూల్ రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, కర్నూల్ తాలూకా యుపిఎస్ సీఐ శ్రీధర్, కోడుమూరు సీఐ తబ్రేజ్ మరియు సైబర్ సెల్ సీఐ ఎస్ వేణుగోపాల్ గార్లతో పాటు ఎస్. ఐలను, సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించినారు

## భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించండి
## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు
## 3వ వార్డు బండిమెట్టలో విస్తృత పర్యటన



కర్నూలు, మార్చి 21(శ్రీచక్ర): నగరంలోని 3వ వార్డు బండిమెట్టలో సచివాలయం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని నగరపాలక కమిషనర్ యస.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన బండిమెట్ట ప్రాంతంలో ప్రజలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. చిన్నపాటి సమస్యలతో పాటు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, నిరుపయోగ స్థలాల్లో ప్రజలకు ఉపయోగపడే భవనాలను నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి దామోదర్, ట్రైనీ ఏఈ స్వాతి, శానిటేషన్ ఇంస్పెక్టర్ లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



గుడూరు, మార్చి 2 (శ్రీచక్ర): తిరు మల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో గూడూరు మండలం, మల్లాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతు న్న ధార్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్త దాస్ జీ చేసిన ధార్మిక



ప్రవచనాలు, శుక్రవారం ఆగమ పండితులు అగ్రహారం రాఘవేంద్రాచార్యులు స్థానిక మహిళలతో గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానంతరం భక్తులందరికీ భోజన సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి , గ్రామ సర్పంచ్ యం.భాగ్యమ్మ, యం.రాఘవేంద్రా రెడ్డి, బి.సోమే శ్వర రెడ్డి, అర్చకులు నంబి చెన్నకేశవులు, తిమ్మప్ప, భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి :మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

కర్నూలు, మార్చి 21 (శ్రీచక్ర): నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం లో ఆ సంస్థ మాజీ చైర్మన్ కేజీ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 190వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు . శుక్రవారం ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేజీ గంగాధర్ రెడ్డి తోపాటు మెడికవర్, శాంతిరాం హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు . అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేజీ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో 190వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు .ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు కంటి సమస్యలను ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స పొందితే అంధత్వం వంటి తీవ్ర సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ఆయన తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేజీ గంగాధర్ రెడ్డి ఇలాంటి కంటి వైద్య శిబిరాలను మరెన్నో నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాల నుండి సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని చెప్పారు .ముఖ్యంగా కంటికి అందించిన సమస్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు.



# మార్చి నెల లోపు మిని గోకులం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం

సీసీ రోడ్ల నిర్మాణాల్లో కర్నూలు జిల్లా అగ్రస్థానంలో ఉండడంతో కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ని అభినందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్





కర్నూలు, మార్చి 21 (శ్రీచక్ర): మార్చి నెల లోపు మిని గోకులంలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి వివరించారు. శుక్రవారం విజయవాడ కార్యాలయం నుండి ఫార్మ్ ఫండ్ ఏర్పాట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల పురోగతి, గోకులంల నిర్మాణాల పురోగతి తదితర అంశాల పై అన్ని జిల్లా కలెక్టర్ లతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గారికి వివరిస్తూ గోకులంల నిర్మాణాలకు సంబంధించి కర్నూలు జిల్లాలో 1200 లక్ష్యానికి గాను 664 పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ లో ఉన్న వాటిని కూడా 15 రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ డిప్యూటీ సీఎం కి వివరించారు.. నాణ్యతతో పనులు పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం కర్నూలు కలెక్టర్ ను ఆదేశించారు.. సీసీ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి కర్నూలు జిల్లా 119.70 కిలోమీటర్లకు గాను, 116.72 కిలోమీటర్లు పూర్తి చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని కలెక్టర్ డిప్యూటీ సీఎం కి వివరించారు...సీసీ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి పురోగతి బాగా సాధించడంతో డిప్యూటీ సీఎం కర్నూలు కలెక్టర్ ను అభినందించారు... 70 సంవత్సరాల తర్వాత కూడా రోడ్డు లేని గ్రామాలు జిల్లాలో 21 ఉన్నాయని అందులో 17 కోట్ల రూపాయలతో 11 గ్రామాల్లో రోడ్ల పనులు మొదలు పెట్టామని, పెండింగ్ లో ఉన్న 10 గ్రామాల్లో కూడా రోడ్ల పనులు ఏప్రిల్ నాటికి మొదలు పెట్టీ త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మెగ్నరేజ్ డైరెక్టర్ షణ్ముఖ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డ్వామా పిడి వెంకటరమణయ్య , పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22వ తేదీన డిప్యూటీ సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా




కర్నూలు, మార్చి 21 (శ్రీచక్ర): ఈ నెల 22వ తేదీన డిప్యూటీ సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఓర్వకల్లు మండలం పుడిచెర్ల గ్రామ పరిధిలో ఉన్న పొలంలో ఫార్మ్ పాండ్ కు భూమి పూజ చేసి, తదుపరి బహిరంగ సభలో పాల్గొననున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9.45 గంటలకు డిప్యూటీ సిఎం ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు చేరుకుని అనంతరం పుడిచెర్ల గ్రామ పరిధిలో ఉన్న పొలంలో ఫార్మ్ పాండ్ కు భూమి పూజ చేసి,తదుపరి బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తు, స్టేజ్ అరేంజ్మెంట్స్, బ్యారికేడింగ్, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఏర్పాట్లను పరిశీలించారు.. ఆయా శాఖల అధికారులతో మాట్లాడుతూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మంగ్రేగా డైరెక్టర్ షణ్ముక్ కుమార్, జడ్పి సి ఇ ఓ నాసర రెడ్డి ,ఎస్ ఇ పిఆర్ రామచంద్రారెడ్డి,ఎస్ ఇ ఆర్ డ బి మహేశ్వర్ రెడ్డి,ఎస్ ఇ ఆర్ డబ్లు ఎస్ నాగేశ్వరరావు, ఎస్ ఇ ట్రాన్స్ కో ఉమాపతి, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శాంత కుమారి , ఆర్ టి సి ఆర్ఎం శ్రీనివాసులు , కర్నూలు ఆర్ డి ఓ సందీప్ కుమార్, డ్వామా పిడి వెంకట రమణయ్య, డి ఆర్ డి ఏ పిడి రమణా రెడ్డి, మెప్మా పి డి నాగ శివ లీల, డి ఐ పి ఆర్ ఓ జయమ్మ , కర్నూలు డి ఎస్ పి బాబు, ప్రసాద్, డి ఎమ్ సివిల్ సప్లైస్ నాగ సుధ ,డి ఎస్ ఓ రాజా రఘువీర్, డి ఏం హెచ్ ఓ శాంతి కళ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 3.48 కోట్లు



మంత్రాలయం, మార్చి 21(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం హుండీ ఆదాయం రూ. 3,48,69,621లు సమకూరినట్లు శుక్రవారం మఠం మేనేజర్ వెంకటేష్ జోషి తెలిపారు. హుండీ లెక్కింపులో భాగంగా భక్తులు బంగారం 37. 200 మిల్లీ గ్రాములు, వెండి 1కేజీ 28 గ్రాములు వచ్చినట్లు వారు తెలిపారు.

## వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి , ఇండోర్ స్టేడియం నిర్మాణం పునః ప్రారంభించాలి

-ఏఐవైఎఫ్ యువకులు విద్యార్థుల మానవహారం
-మండల అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్ )డిమాండ్.




మంత్రాలయం, మార్చి 21(శ్రీచక్ర) :మంత్రాలయం నియోజవర్గం కేంద్రంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని పునాదులుకే పరిమితమైన ఇండోర్ స్టేడియం నిర్మాణాన్ని పునః ప్రారంభించాలని శుక్రవారం అఖిల భారత యువజన సమైక్య మండల అధ్యక్షుడు కే చిన్న ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమంలో భాగంగా అంబేద్కర్ సర్కిల్ నుంచి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా మానవహారం నిర్వహించి రాఘవేంద్ర కూడలిలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి. రాజీవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టీ. తామస్, మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు జాఫర్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రాలయం నియోజవర్గం ఏర్పడి ఇప్పటికి 20 సంవత్సరాలు గడిచినప్పటికీ మంత్రాలయం ప్రజలకు ప్రభుత్వ హాస్పిటల్ సదుపాయం లేక సకాలంలో వైద్యం అందక , అనారోగ్యం బారిన పడిన వాళ్ళు గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ హాస్పిటల్ సదుపాయం లేక దూరప్రాంతాలకు వెళ్లే సందర్భాలలో 9 నెలలు మోసిన పసి కందు తల్లి ప్రాణాలు కూడా పోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. అంతే కాకుండా అత్యవసర సమయాల్లో వైద్యం అందక చనిపోయిన సందర్భాలు కూడా కొన్ని వందల్లో ఉన్నాయి. కాబట్టి మంత్రాలయం నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన 100 పడకల ప్రభుత్వాసుపత్రి ఏర్పాటు చేయాలని లేదంటే వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు కోసం కంకణ బద్ధులవుతామని రానున్న రోజుల్లో దశల వారి ఉద్యమాల్లో భాగంగా ఆమరణ నిరాహార దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు జాఫర్ పటేల్, నందవరం మండలం కార్యదర్శి నరసింహులు, పెద్దకడబూరు సమితి సభ్యులు భాష, మంత్రాలయం యువజన నాయకులు ఎం మనోజ్, ఎం.మురళి, ఎం. విజయ్, డి. శ్రీశైలం, డి. ప్రాణేష్ ఎం. ప్రవీణ్, కే .చిన్న రాజు, వినీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇచ్చినహామీ నెరవేర్చే నాయకుడు లోకేష్ బాబు

**మీసేవ కేంద్రాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం**

**అసెంబ్లీలో ప్రస్తావించిన మంత్రి లోకేష్**

**హర్షం వ్యక్తం చేస్తున్న మీసేవ నిర్వాహకులు ఆపరేటర్లు**



కోట మార్చి 21 (శ్రీచక్ర ) : ఇచ్చిన హామీ తప్పకుండా నెరవేర్చే నాయకుడు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి వర్యులు లోకేష్ బాబు అని మీసేవ నిర్వాహకులు మట్టిగుంట.సురేంద్ర బాబు అన్నారు.కోటలో పత్రికా ముఖంగా మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో మీసేవ కేంద్రాల నిర్వాహకులకు ఇచ్చిన హామీ మేరకు మీసేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం పూర్వ వైభవం తీసుకొస్తామని ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు అసెంబ్లీలో ప్రస్తావించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ 20 ఏళ్లుగా రాష్ట్ర ప్రజలకు త్వరిత గతిన ప్రజలకు పలు రకాల సేవలు అందిస్తున్న మీసేవ కేంద్రాలను గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాలు సైతం లెక్కచేయకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా 20 వేలమంది నిరుద్యోగుల ఉపాధిని వైసీపీ ప్రభుత్వం రోడ్డున పడేసిందని అన్నారు. లోకేష్ బాబు యువగళం పాదయాత్ర జరుగుతున్న సమయంలో మీసేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి మీసేవ కేంద్రాలకు పూర్వవైభవం తీసుకొస్తామని ఇచ్చిన హామీని అసెంబ్లీలో ప్రస్తావిస్తూ నిరుద్యోగులను గుర్తించడం శుభపరిణామం అని అన్నారు .కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకుమేలుజరుగుతుందనిఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## ఏరియా ఆసుపత్రిలో వృద్ధుడుకు అరుదైన శస్త్ర చికిత్స.







రామచంద్రపురం, మార్చి 21(శ్రీచక్ర)రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో 70 ఏళ్ల ఒక వృద్ధుడు మోకాలిపై ఏర్పడిన భారీ కంతేను సుమారు రెండు గంటలపాటు శస్త్ర చికిత్స చేసి తొలగించారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రవీణ్, మరో సర్జన్ కళ్యాణ్ బాబు, విజయవంతంగా పూర్తి చేశారు. ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన చెల్లుబోయిన సత్యనారాయణ (70) గత కొద్ది కాలంగా అతని కుడికాలు మోకాలుపై చిన్న కనితిగా బయలుదేరిన కనితి భారీ స్థాయిలో పెరిగిపోవడంతో శుక్రవారం ఈ శస్త్ర చికిత్స చేశారు. ఈ చికిత్స విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ ప్రవీణ్ ను కళ్యాణ్ బాబులను ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన పలువురు విషయం తెలుసుకుని అభినందించారు .భవిష్యత్తులో ఇలాంటి శస్త్ర చికిత్సలను ఎక్కడకు రిఫర్ చేయకుండా ఇక్కడ ఏరియా ఆసుపత్రిలోనే చేయాలని పలువురు ఈసందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ మోకాలు నుండి తొలగించిన కంతేను పరీక్షలు నిమిత్తం పంపడం జరుగుతుందని ఆ పరీక్షల్లో ఏ రకమైన వ్యాదికి చెందినదనే విషయం తేలనుందని తెలిపారు.

## ఆర్వో ప్యూరిఫైయర్ ని ప్రారంభించిన జిల్లా జడ్జి

రామచంద్రపురం, మార్చి 21(శ్రీచక్ర)స్థానిక సీనియర్ సివిల్ జడ్జి ప్రాంగణంలో శుక్రవారం 13వ ఎడిషనల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఎం. శంకర్రావు ఆర్వో ప్యూరిఫైయర్ ప్రారంభించారు. కక్షిదారుల దాహార్తిని తీర్చేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ అరుణ సౌజన్యంతో ఈ ప్యూరిఫైయర్ ని ఏర్పాటు చేశారు. వేసవి ఎండలు తీవ్రమవుతున్న సందర్భంగా కోర్టు ప్రాంగణంలో మంచినీటి సదుపాయాన్ని కల్పించడం పట్ల కక్షిదారులు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేశ్వరరావు జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, సాయి ప్రసాద్ వాడ్రేవు ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ, జూనియర్ల ప్రతినిధి పిల్లా పృధ్వి, ఎన్.వి.శేషు



# తెలుగు చిత్ర పరిశ్రమానికి సరికొత్త సంగీతాన్ని అందించాలన్నదే లక్ష్యం ?

## బి.జి.షిర్డిసంగీత దర్శకులు కోటి స్ఫూర్తిదాయకం

కోట మార్చి 21 (శ్రీచక్ర) : చిన్న వయస్సు నుంచే సంగీతం,పాటలు పాడడం,చిత్రలేఖనం లాంటి వాటిపై ఆసక్తి ఎక్కువగా ఉండేదని బిజీ షిర్డీ అన్నారు.అపారమైన కృషితో సంగీత ప్రపంచంలో తనదైన శైలిలో పాటల రచయితగా,సంగీత దర్శకురాలిగా,గాయనిగా గుర్తింపు తెచ్చుకుని,సాహిత్య విలువలతో,సరికొత్త సంగీతాన్ని అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు బి.జి.షిర్డి. అయితే ఉద్యోగరీత్యా అమెరికాలో సాఫ్ట్వేర్ రంగంలో ఉంటూ సంగీతం మీద మక్కువతో అప్పుడప్పుడు అమెరికాలో ఏర్పాటు చేసే తెలుగు సభల్లో పాటలు పాడుతూ అందరికీ పరిచయస్థురాలు అవ్వడం విశేషం.ప్రస్తుతం రెండు రోజులు క్రితం సొంత గ్రామం అయినటువంటి కోట పట్టణానికి రావడం జరిగింది.అనంతరం ప్రజాశక్తితో బీజీ షిర్డీ మాట్లాడుతూనెల్లూరు జిల్లా ప్రస్తుతం (తిరుపతి జిల్లా)కోట గ్రామంలో జన్మించిన ఆమె, సంగీతంతో పాటు చిత్రలేఖనం,ఫోటోగ్రఫీ వంటి కళలలో కూడా విద్యార్థి దశలోనే ఎన్నో బహుమతులు అందుకున్నానని,తల్లి తండ్రులు అరుణ,నారాయణ స్వామి ప్రోత్సాహంతో విద్యలోనూ మంచి రికార్డులు సాధించారన్నారు.అస్సాంలో జరిగిన జాతీయ సాంస్కృతిక శిబిరంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం బృందానికి గాయనిగా,కీబోర్డ్ ప్లేయర్ గా ప్రాతినిధ్యం వహించారు.



భారతీయం,వెస్ట్రన్ క్లాసికల్ మ్యూజిక్ నేర్చుకున్నారని తెలిపారు.సంగీత ప్రయాణంఐటీ రంగంలో కెరీర్ మొదలైనప్పటికీ, సంగీతంపై ఉన్న మక్కువను వదులుకోకుండా 2008 లో ఈటీవీ, వనిత టీవీ లాంటి ఛానెల్స్ నిర్వహించిన పాటల పోటీల్లో పాల్గొని విజయాలు సాధించి, సంగీత దర్శకులు శశి ప్రీతం,ఎం.ఎం. శ్రీలేఖ వంటి ప్రముఖుల వద్ద ప్రశంసలు పొందారు. సంగీత దర్శకురాలిగా ఎదుగుదలవృత్తి పరంగా అమెరికాలో ఐటీ రంగంలో ఉంటూనే,సంగీతం మీద ఇష్టంతో ఎంతోమంది సంగీత ప్రియులను తన పాటలతో అలరిస్తున్న షిర్డి,యూట్యూబ్ సింగిల్స్,ఆల్బమ్స్,సినిమాలకు సంగీతం అందించారు.ముఖ్యంగా కౌగిలి అనే సినిమాకు పాటలు రాసి,స్వయంగా బాణీలు సమకూర్చారు. చిన్నతనం నుంచి ప్రముఖ సంగీత దర్శకులు కోటి,ఏ ఆర్ రెహమాన్ లు తనకు ఆదర్శం అన్నారు . సంగీత పరిశ్రమలో ఉన్న ఎంతో మంది ప్రముఖ గాయకులతో కలిసి పని చేసే అవకాశం ఆమె కు లభించిందన్నారు.విజయ్ యేసుదాస్, కార్తీక్,హేమచంద్ర,ఎన్.సి.కరుణ్య,శ్రీరామ చంద్ర,హరి చరణ్,సునీత,శిరీష భాగవతుల,ప్రవీణ్ కుమార్ వంటి ప్రముఖ గాయకులు షిర్డి సంగీత దర్శకత్వం వహించిన మరియు రచించిన పాటలను పాడారన్నారు.ప్రముఖ గీత రచయిత అనంత శ్రీరామ్ రాసిన వావ్ పాటకు సంగీత దర్శకత్వం వహించి అనేక మంది సినీ ప్రముఖులు ప్రశంసలు పొందానని గుర్తు చేశారు.సినిమాలు,ఆల్బమ్స్ సినిమాలు:1.క్యాబ్ స్టోరీ 2.క్లాస్ బై సోల్జర్స్3 .కౌగిలి (త్వరలో విడుదల) ? సంగీతం,సాహిత్యం ప్రాచుర్యంలో ఉన్న పాటలు (సంగీతం, సాహిత్యం):1.హెడ్ ఓవర్ హీల్స్ తెలుగు - 1 మిలియన్ వ్యూస్2.వావ్ ఆల్బమ్ - 4 మిలియన్ వ్యూస్3.ఎన్నెన్ని చిత్రాలు చేసావే - 1 మిలియన్ వ్యూస్4.మహిళా నీకు జోహారులుప్రముఖ పాటల సాహిత్యం:1.రాష్ట్ర పతాక2.లవ్ రింగ్టోన్ సాంగ్3.ఎన్నెన్ని చిత్రాలు చేసావే4.నీతో జాతాయి రానా5.మరీ మారీ నచ్చావుల 6.మహిళా నీకు జోహారులుకష్టపడితే సాధ్యమే!ఐటీ రంగంలో పనిచేస్తూనే,స్వయం కృషితో,సాధనతో అహర్నిశలు కష్టపడి సాహిత్య విలువలతో సరికొత్త సంగీతాన్ని అందించాలనే లక్ష్యంలో సాగుతున్న ఆమె ప్రయాణం స్ఫూర్తి దాయకం.ప్రతి పాటలోనూ తన హృదయాన్ని కలపడం, అద్భుతమైన రాగాలను మేళవించడం ఆమె ప్రత్యేకత.సంగీత ప్రపంచంలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటూ?!మీ బిజీ షిర్డీ..

# భూసార పరీక్షలు అపరాల సాగుపై రైతులకు శిక్షణ

కాజులూరు, మార్చి 21 (శ్రీచక్ర)కాజులూరు మండల పరిదిలో పలుచోట్ల రైతులకు భూసార పరీక్షలతో పాటు అపరాల సాగుపై వ్యవసాయ అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం మండలానికి చెందిన తర్లంపూడి మామిడాడ ,శీల , తదితర గ్రామాల్లో భూసార పరీక్షలు ఆధారంగా ఎరువుల యాజమాన్యంపై శిక్షణనిర్వహిచి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ కే.మాధవి విచ్చేసి రైతులకు భూసార పరీక్షలు చేయు విధానాన్ని తెలిపారు .అలాగే భూసార పరీక్ష కార్డు ద్వారా ఎరువుల వాడకాన్ని గురించి వివరించారు. తద్వారా ఎరువుల ఖర్చు తగ్గించుకుని ఆరోగ్యవంతమైన పంటను పండించడం ద్వారా నేలను విషతుల్యం కాకుండా కాపాడుకోవచ్చని వివరించారు. కరప సబ్ డివిజన్ ఎడిఎ కె.బాబు






రావు మాట్లాడుతూరైతులందరూవేసవి పంటగా మినుము , పెసరు పంటను పండిచాలని కోరారు. వాటికి అవసరమైన విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం 50% సబ్సిడీ పై సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ పంటల ద్వారా రైతులు అదనపు ఆదాయం తో పాటు భూసారాన్ని పెంపొందించుకోవచని తెలిపారు.ఈకార్యక్రమం లోమండలవ్యవసాయఅధికారివి.అశోక్,ఎఇఒశ్రీనివాస్, సర్పంచులు నరాలబాలరాజు,కోమలివెంకటరమణ,ఎంపిటిసిగొల్లపల్లి సింహాద్రి, వ్యవసాయ సహాయకులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గేటు తీయలేదని మహిళా కానిస్టేబుల్ పై టీచర్ ఆగ్రహం!

**కాజులూరు పరీక్షా కేంద్రం వద్ద ఘటన.**

కాజులూరు, మార్చి 21( శ్రీచక్ర)పరీక్షా కేంద్రం నందు లోపలకు వెళ్ళేందుకు గేటు తీయలేదని అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ పై అదే స్కూల్లో పనిచేసే ఒక టీచర్ ఆగ్రహం వ్యక్తం చేసి తన జులం చూపించిన ఘటన మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పరిక్షా కేంద్ర నందు చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నిబంధనలో మేరకు 12:45 వరకు స్పెడ్ మినహా ఎవరొచ్చినా పరీక్ష కేంద్రానికి సంబంధించి మెయిన్ గేటు తీయకూడదనేటువంటి ఖచ్చితమైన నిబంధనలు ఉన్నాయి. ఇందుకోసం ఆయాచోట్ల పోలీస్ సిబ్బందిని నియమిస్తారు. ఈ తరుణంలో కాజులూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో పనిచేసే ఒక టీచర్ 12 30 నిమిషాలకు అక్కడికి చేరుకుని గేటు తీయమని అడగడం జరిగింది.దీంతో విధుల్లో ఉన్న గొల్లపాలెం పోలిస్టేషకు చెందిన మహిళా కానిస్టేబుల్ జి.సుచింద్ర గేటు వద్దకు వచ్చి 12:40 వరకు ఆగాలని సూచించారు. దీంతో గేటు తీయమని కోరిన టీచర్ టైం అయ్యే వరకు అక్కడే వేచి ఉండి గేటు తీసిన తర్వాత నేను ఎవరో తెలుసా? నేను ఇక్కడ హెచ్ ఎం అని మహిళా కానిస్టేబుల్ సుచింద్రపై



ఊగిపోతూ ఆగ్రహం వ్యక్తం చేసి తాపాన్ని చూపించాడు. దీంతో మహిళా కానిస్టేబులు అతని ప్రవర్తన పై అసహనం వ్యక్తం చేసి నిశ్చయరాలై ఉండిపోయింది. ఇదంతా గమనిస్తున్న ఈ ఘటన అక్కడే ఉంటూ పలువురు స్థానికుల విలేకరుల దృష్టిలో పడింది. మరి ఒక హెచ్ఎం అంటూ తన కేడర్ ని చెప్పి మరీ ఆమెపై ఇలా దురుసుగా ప్రవర్తించడం మాట ఎలా ఉన్నా పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ నిబంధనలు ఆసీనియర్ ఉపాధ్యాయునికి తెలియక పోవడం హాస్యాస్పదమే. అయినా ఆ ఉపాధ్యాయుడు అక్కడ హెచ్ఎం కాదని ఇక్కడ కాజులూరులో హెచ్ఎం గా పనిచేస్తున్న పంపిన కృష్ణమూర్తి పదవ తరగతి పరీక్షల్లో మరొక కేంద్రానికి సి ఎస్ గా వెళ్లినట్లు తెలిసింది.

## నేడు కాజులూరు మండల పరిషత్ సమావేశం



కాజులూరు, మార్చి 21( శ్రీచ
సభ్య సాధారణ సమావేశవ
కార్యాలయంలో నిర్వహించనున
.రాంబాబు పేర్కొన్నారు. ఈ సమ
2.00 గం.లకు కాజులూరు మం
సమావేశపు మందిరము ఎంపి
ఏర్పాటు చేయడం జరుగుతుం
మండల పరిధిలో ఎంపీటీసీలు స
విజనల్ స్థాయి మండల స్థాయి
శాఖలకు సంభందించిగతసమావేశంలోసభ్యులుఅడిగిన అంశాలపై తీసుకున్న చర్యలు తోపాటు ప్రస్తుతం అయాశాఖలలో అమలు జరుగుచున్న కార్యక్రమములకు సంబందించి పూర్తి సమాచారము తో తప్పక హాజరు కావాలని ఎంపిడివో రాంబాబు కోరారు.

### కులవృత్తి దారులు వినియోగించే పనిముట్లపై అవగాహన





కాజులూరు, మార్చి 21( శ్రీచక్ర)ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఆదరణ-3 ద్వారా బీసీ కుల వృత్తిదార్లు వినియోగించే పనిముట్లపై అవగాహన సదస్సు నిర్వహించారు .ఈమేరకు కాజంలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం బీసీకులవృత్తి సంఘాల పెద్దలతో ఆదరణ-3ప్రోగ్రాం లో ఆయావృత్తులకుఅవసరమైనపనిముట్లు వివరాలు సేకరించారు . మండలపరిషత్అధ్యక్షురాలు మాతాభారతి, ఎంపిడివో జె.రాంబాబుసమక్షం లోకార్యక్రమంనిర్వహించారు.ఈ సమావేశానికి మండల పరిధిలో సుమారు 100 మంది ఆయా వృత్తి సంఘాల నాయకులుహాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయాకులాల కుల వృత్తుల పనిముట్లు ఏమి అవసరమో,ఏమి కావాలో తెలుసుకొని వాటియొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కుల వృత్తులద్వారా జీవనోపాది కలిగించుటకు అవగాహన కల్పించడం జరిగింది..

# ఏపీలో రెండు కొత్త రైల్వే లైన్లు



ఒంగోలు మార్చి 21, ఆంధ్రప్రదేశ్లో కొత్త రైలు మార్గాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు కొనసాగుతున్నాయి. అలాగే ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన ఒంగోలు-దొనకొండ, మార్కాపురం -శ్రీశైలం రైలు మార్గాలను ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈ రైల్వే లైన్ల అంశాన్ని లోక్సభలో ప్రస్తావించారు. ఈ రైల్వే లైన్లను నిర్మించాలని కేంద్రాన్ని కోరడంతో పశ్చిమ ప్రాంత వాసులు ఆశగా ఎదురు చూస్తున్నారు. కేంద్రంలో కదలిక వచ్చి రైల్వేమంత్రి స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారుగతంలోనే ప్రకాశం జిల్లాకు సంబంధించి ఒంగోలు - దొనకొండ రైల్వేలైను నిర్మాణం అంచనాలు తయారుచేయాలని ఆదేశాలు వచ్చాయి. మార్కాపురం నుంచి శ్రీశైలంకు రద్దీ పెరగడంతో ఈ రైల్వేలైను ఉపయోగంగా ఉంటుందని భావించారు. ఈ రైల్వే లైన్ పూర్తి చేస్తే గుంటూరు, విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాల నుంచి శ్రీశైలం వెళ్లే మల్లన్న భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని చెబుతున్నారు. ఈ అంశాన్ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి గతంలో కూడా లోక్సభలో ప్రస్తావించారు. ప్రకాశం జిల్లాకు సంబంధించి ఈ రెండు కొత్త రైల్వేలైన్లకు అనుమతులు ఇవ్వాలని కోరారు. తాజాగా మరోసారి ఆయన నడికుడి -శ్రీకాళహస్తి రైల్వేమార్గంలో డెమో రైళ్లను నడపటంతో పాటుగా జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని కోరారు. పశ్చిమ ప్రాంతంలోని ఈ మూడు రైల్వేలైన్లు కనుక పూర్తి చేస్తే రైతులకు, ప్రజలకు రవాణా సౌకర్యం కూడా మెరుగవుతుందంటున్నారు.ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం మీదుగా నడికుడి -శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ రైలు మార్గంలో గుంటూరు జిల్లా నడికుడి నుంచి శ్యామలాపురం, దర్శి, పొదిలి వరకు పట్టాల పనులు పూర్తి చేశారు. దర్శి వరకు రైళ్లతో ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. ప్రస్తుతం పొదిలి మండలంలోని దాసళ్లపల్లి, పొదిలిలో స్టేషన్ల నిర్మాణం కొనసాగుతోంది. పొదిలికి సమీపంలోని రాజుపాలెం దగ్గర నిర్మిస్తున్న స్టేషన్కు ముందు ట్రాక్ పనులు ప్రారంభం కాలేదు. అక్కడ రైతులు కోర్టుకు వెళ్లడంతో 200 మీటర్ల పనులు నిలిపివేసి.. మిగిలిన చోట్ల పనులు చేపట్టారు. ఈ రైలు మార్గంలో పొదిలి రైల్వేస్టేషన్ అవతల నుంచి కనిగిరి వరకు వాగులపై వంతెనల నిర్మాణాలు పూర్తి చేయగా.. ట్రాక్ పనులు సైతం ముగింపు దశకు వచ్చాయి. పొదిలి, కనిగిరి, పామూరు మీదుగా ఉమ్మడి నెల్లూరు జిల్లా వైపు ట్రాక్ నిర్మాణ పనుల్ని చేపట్టాలని భావిస్తున్నారు. ఈ మేరకు నెల్లూరు జిల్లాలో కూడా ట్రాక్ పనులు త్వరలో ప్రారంభిస్తారని చెబుతున్నారు.

# మూడున్నర కోట్ల జనాభా...

## నాలుగున్నర కోట్ల మొబైల్ ఫోన్లు



హైదరాబాద్, మార్చి 22, తెలంగాణలో జనాభా కంటే మొబైల్ ఫోన్ల సంఖ్య ఎక్కువగా ఉంది. ఇది ఆధునిక టెక్నాలజీ వినియోగం, రాష్ట్రంలోని కనెక్టివిటీ స్థాయిని సూచిస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా సుమారు 3.50 కోట్లు (35 మిలియన్లు)గా ఉంది. అయితే, 2025 నాటికి ఈ సంఖ్య కొంత పెరిగి 3.77 కోట్లు లేదా అంతకంటే ఎక్కువగా ఉండవచ్చని అంచనా వేయవచ్చు, ఎందుకంటే రాష్ట్ర జనాభా దశాబ్ద వృద్ధి రేటు (2001?2011) 13.58%గా ఉంది. మొబైల్ ఫోన్ సంఖ్యల విషయానికొస్తే, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా తాజా డేటా ప్రకారం, తెలంగాణలో యాక్టివ్ మొబైల్ కనెక్షన్ల సంఖ్య జనాభా కంటే ఎక్కువగా ఉంది. 2023 సెప్టెంబర్ నాటికి తెలంగాణలో 4.5 కోట్లకు పైగా మొబైల్ సబ్స్క్రిప్షన్లు ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఇది జనాభా కంటే సుమారు 20?25% ఎక్కువ.బహుళ సిమ్ వినియోగం: చాలా మంది వ్యక్తులు ఒకటి కంటే ఎక్కువ సిమ్ కార్డులను ఉపయోగిస్తారు ఒకటి వ్యక్తిగత వినియోగం కోసం, మరొకటి వ్యాపారం లేదా ఇంటర్నెట్ కోసం. ఇది మొబైల్ కనెక్షన్ల సంఖ్యను పెంచుతుంది.ఇంటర్నెట్ వ్యాప్తి: తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో, ఇంటర్నెట్ వినియోగం చాలా ఎక్కువ. దీని కోసం చాలా మంది డేటా సిమ్‌లను అదనంగా కొనుగోలు చేస్తారు.వ్యాపార కనెక్షన్లు: ఐటీ హబ్‌గా ఉన్న హైదరాబాద్‌లో వ్యాపార సంస్థలు, కంపెనీలు ఉద్యోగుల కోసం బహుళ కనెక్షన్లను నిర్వహిస్తాయి.పిల్లలు, వృద్ధులు: జనాభాలో కొంత శాతం (పిల్లలు, వృద్ధులు) ఫోన్‌లను ఉపయోగించకపోయినా, కనెక్షన్ల సంఖ్య వారిని కూడా మించిపోతుంది.5 కోట్లకు చేరే అవకాశం..ఈ ట్రెండ్ కొనసాగితే, తెలంగాణలో మొబైల్ కనెక్షన్ల సంఖ్య 5 కోట్లకు చేరవచ్చు, అదే సమయంలో జనాభా 4 కోట్ల లోపే ఉండవచ్చు. ఇది జనాభా కంటే ఫోన్ సంఖ్యలు ఎక్కువగా ఉన్నాయనే వాస్తవాన్ని బలపరుస్తుంది. ఈ ధోరణి భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా కనిపిస్తుంది, కానీ తెలంగాణలో ఐటీ రంగం మరియు అధిక అక్షరాస్యత (66.46% ? 2011, ఇప్పుడు మరింత పెరిగి ఉండవచ్చు) దీనిని మరింత ప్రోత్సహిస్తున్నాయి.

# ఇక ఇమ్మిగ్రేషన్స్ నిబంధనలు కఠినం

హైదరాబాద్, మార్చి 22, (న్యూస్ పల్స్)అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఆ దేశంలో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే 38 వేల మంది అక్రమ వలసదారులను వారి దేశాలకు పంపించారు. మరికొందరిని అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఇక ఇమ్మిగ్రేషన్స్ నిబంధనలు కఠినం చేశారు. తాజాగా వీసా జారీలో సవరణలు చేశారు. సరికొత్త వ్యవస్థను తీసుకురావాలని నిర్ణయించారు. ఫారిన్ లేబర్ యాక్సెస్ గేట్వే వ్యవస్థలో ఐదేళ్ల కంటే పాత రికార్డులు, దరఖాస్తులను మార్చి 20 నుంచి తొలగించనున్నారు. దీంతో హెచ్?1బీ వీసా ప్రోగ్రామ్లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయితాజా ఆదేశాల ప్రకారం, మార్చి 20 నుంచి ఐదేళ్ల కంటే పాత రికార్డులను సిస్టమ్ నుంచి తొలగిస్తారు. ఉదాహరణకు, 2020 మార్చి 22న ఒక దరఖాస్తుపై తుది నిర్ణయం వెలువడి ఉంటే, 2025 మార్చి 22న ఆ రికార్డు తొలగించబడుతుంది. ఉద్యోగులకు సంబంధించి ఐదేళ్ల కంటే పాత వీసా రికార్డులను మార్చి 19లోగా డౌన్‌లోడ్‌చేసుకోవాలని సంస్థలకు సూచించారు. లేకపోతే ఆ రికార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హెచ్?1బీతో పాటు తాత్కాలిక మరియు శాశ్వత లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తులపై ఈ తొలగింపు ప్రభావం చూపనుంది. ఆఫీస్ ఆఫ్ ఫారిన్ లేబర్ సర్టిఫికేషన్ ఈ మార్పులకు సంబంధించి నోటీసులు జారీ చేసింది.ఇక వీసా కోసం త్వరలో యూఎస్ ఇమ్మిగ్రేషన్‌విభాగం కొత్త దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించనుంది. ఈ నిర్ణయం దరఖాస్తుదారులకు పారదర్శక సేవలు అందించేందుకేనని ట్రంప్ ప్రభుత్వం తెలిపింది. అందుకే పాత రికార్డులను తొలగిస్తున్నామని వివరించింది. 2025 నుంచి హెచ్?1బీ వీసా జారీలో కొత్త విధానం అమలులోకి రానుంది. ఇకపై ఒక లబ్ధిదారు బహుళ దరఖాస్తులు సమర్పించినా, అవి ఒకే అప్లికేషన్‌గా పరిగణించబడతాయి. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు 'కేంద్రీకృత?ఎంపిక ప్రక్రియ'ని అమలు చేస్తున్నట్లు యూఎస్ పౌరసత్వ, వలస సేవల విభాగం పేర్కొంది. కొన్ని సంస్థలు బహుళ రిజిస్ట్రేషన్ల ద్వారా లాటరీ విధానంలో అనుచిత లాభాలు పొందుతున్నాయని, దీన్ని అరికట్టేందుకు ఈ నిబంధనలు తీసుకొచ్చామని వెల్లడించింది.

# ముగింపు దిశగా యుద్ధం

మాస్కో, మార్చి 22, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌భారీ మెజారిటీతో విజయం సాధించారు. జనవరి 20న అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లో అడుగు పెట్టారు. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి హామీలు నెరవేర్చడంపై దృష్టి పెట్టారు. వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ, కానిస్టిట్యూషనల్ ఆర్డర్స్ జారీ చేస్తున్నారు. మరోవైపు యుద్ధాలు ఆపేందుకు ఇటు రష్యా, ఉక్రెయిన్, అటు ఇజ్రాయెల్‌తో చర్చలు జరిపారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం చేయించారు. ఇప్పుడు రష్యా?ఉక్రెయిన్ యుద్ధం పూర్తిగా ఆపే ప్రయత్నంలో సక్సెస్ అయినట్లు కనిపిస్తోంది. వాషింగ్టన్ నుంచి వెలువడిన వార్తల ప్రకారం, ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని శాంతియుతంగా ముగించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అంగీకరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సుమారు రెండు గంటల ఫోన్ సంభాషణ తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్ హౌస్ తెలిపింది. ఈ సందర్భంగా ఇరు నేతలు శాశ్వత శాంతి స్థాపనతో యుద్ధానికి ముగింపు పలకాలని సంకల్పించారు. అమెరికా, రష్యా మధ్య సంబంధాలు మెరుగుపడాలని, ద్వైపాక్షిక సహకారం అవసరమని వారు ఒకరికొకరు వ్యక్తం చేశారు.రష్యా?ఉక్రెయిన్ యుద్ధం రెండు దేశాలకు తీవ్ర నష్టాలు మిగిల్చింది. అనేక ప్రాణాలు కోల్పోవడంతో పాటు భారీ నిధులు ఖర్చయ్యాయి. ఈ నిధులను ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తే ఎంతో అభివృద్ధి సాధ్యమయ్యేదని వైట్‌హౌస్ అభిప్రాయపడింది. భవిష్యత్తులో ఇలాంటి వివాదాలు తలెత్తకుండా సామరస్యపూర్వక పరిష్కారాలతో ఈ యుద్ధాన్ని ఇప్పుడే ముగించాలని పేర్కొంది. యుద్ధ విరమణకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రంప్, పుతిన్ చర్చించారు. ముఖ్యంగా ఇంధన వనరులు, మౌలిక సదుపాయాలపై దాడులను ఆపడం, నల్ల సముద్రంలో కాల్పులను నియంత్రించడం వంటి అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సాంకేతిక సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని ట్రంప్ సూచించారు. ఇజ్రాయెల్ అంశం కూడా..ట్రంప్?పుతిన్ సంభాషణల్లో ఇజ్రాయెల్ అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. ఇరాన్ ఇజ్రాయెల్‌ను నాశనం చేసే స్థితిలో ఉండకూడదని ఇరు నేతలు అంగీకరించారు. అలాగే, వ్యూహాత్మక ఆయుధాల విస్తరణను నియంత్రించాలని చర్చించారు.పుతిన్ షరతు..అయితే, ఈ శాంతి ప్రక్రియకు పుతిన్ ఒక షరతు విధించారు. ఉక్రెయిన్‌కు విదేశీ సైనిక సాయం, నిఘా సమాచారం అందించడాన్ని పూర్తిగా నిలిపివేయాలని క్రెమ్లిన్ పేర్కొంది. ఈ షరతు ద్వారా వివాదం మరింత తీవ్రతరం కాకుండా రాజకీయ, దౌత్య మార్గాల్లో పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించింది. ట్రంప్ ఈ శాంతి కృషిని స్వాగతించినట్లు క్రెమ్లిన్ అభినందించింది. ఈ చర్చలు రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలికే దిశగా ఒక అడుగుగా భావిస్తున్నారు.

# దేశంలో భారీగా పెరుగుతున్న కోటీశ్వరులు

ముంబై, మార్చి 22, ఇప్పటి వరకు, మన దేశంలో 9 కోట్లకు పైగా ప్రజలు 2024-25 ఆర్థిక సంవత్సరానికి (ఈజ25) ఆదాయ పన్ను రిటర్న్‌లుసమర్పించారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' విడుదల చేసిన తాజా డేటా ప్రకారం, నవోదిత ఆదాయపన్ను చెల్లింపుదార్లలో కేవలం 65 శాతం మంది మాత్రమే రిటర్న్‌లు దాఖలు చేశారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' రిపోర్ట్ ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25) మార్చి 16, 2025 వరకు దాఖలైన ఐటీఆర్‌లలో, దాదాపు ఐదు లక్షలకు మంది పన్ను చెల్లింపుదారులు రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్నట్లు ప్రకటించారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, 4.69 లక్షల మంది వార్షిక ఆదాయం రూ. 1 కోటి దాటింది. అంటే, భారతదేశంలో ప్రస్తుతం ఉన్న కోటీశ్వరుల సంఖ్య 4.69 లక్షలు. ప్రస్తుతం, భారతదేశ జనాభా దాదాపు 144 కోట్లు. వీరిలో.. దాదాపు 14 కోట్ల మంది రిజిస్టర్డ్ టాక్స్‌పేయర్స్ ఉన్నారు. అంటే, మొత్తం జనాభాలో రిజిస్టర్డ్ టాక్స్‌పేయర్స్ సంఖ్య 10 శాతం కన్నా తక్కువే. ఈ లెక్క ఇక్కడితోనే అయిపోలేదు. ఈ 14 కోట్ల రిజిస్టర్డ్ టాక్స్ పేయర్స్‌లో కూడా, రూ. 1 కోటి ఆదాయం దాటిన వాళ్లు (కోటీశ్వరులు) 5 లక్షల మంది కూడా లేరు. ఇది ఆశ్చర్యపరిచే విషయమే. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' సమాచారం ప్రకారం.. 3.89 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు రూ. 1 కోటి నుంచి రూ. 5 కోట్ల మధ్య వార్షిక ఆదాయాన్ని ప్రకటించారు. 36,274 మంది టాక్స్ పేయర్లు రూ. 5 కోట్ల నుంచి రూ. 10 కోట్ల మధ్య వార్షిక ఆదాయం ఉన్నట్లు నివేదించారు. 43,004 మంది రూ. 10 కోట్లకు పైగా వార్షిక ఆదాయం ఉన్నట్లు వెల్లడించారు. దీంతో, ఈ ఆర్థిక సంవత్సరంలో అధిక ఆదాయంగల పన్ను చెల్లింపుదారుల సంఖ్య (రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న వాళ్లు) 4,68,658కి చేరుకుంది. ఆలస్య రుసుముతో కలిపి ఆదాయ పన్ను రిటర్నులను దాఖలు చేయడానికి చివరి తేదీ మార్చి 31, 2025. ఈ గడువుకు ఇంకా కొన్ని రోజుల సమయం ఉంది కాబట్టి, ఈ గణాంకాలు పెరుగుతాయని భావిస్తున్నారు. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్' లెక్కల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు 9.11 కోట్లకు పైగా ప్రజలు ఐటీఆర్‌లు దాఖలు చేశారు. భారతదేశంలో మొత్తం నమోదిత పన్ను చెల్లింపుదారుల సంఖ్య 13.96 కోట్లు. అంటే దాదాపు 65 శాతం మంది మాత్రమే రిటర్న్‌లను దాఖలు చేశారని అర్థం. ఐటీఆర్ ఫైల్ చేసిన వాళ్లలో దాదాపు 8.56 కోట్ల మంది ఆ రిటర్న్‌లను ఈ-వెరిఫై చేశారు. ఆదాయ పన్ను విభాగం ఇప్పటి వరకు రూ. 3.92 లక్షల కోట్లను రిఫండ్ చేసింది.మహారాష్ట్రలో అత్యధికంగా 1.38 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లో 90.68 లక్షల రిటర్న్‌లు దాఖలు కాగా, గుజరాత్‌లో 87.90 లక్షల రిటర్న్‌లు దాఖలయ్యాయి. దిల్లీలో 44.45 లక్షల మంది ఐటీఆర్‌లు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో 30.76 43.79 లక్షల రిటర్న్‌లు దాఖలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 16, 2025 మధ్యకాలంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు గత ఆర్థిక సంవత్సరం (ఈజ24) ఇదే కాలంతో పోలిస్తే 16.2 శాతం పెరిగి రూ. 25.86 లక్షల కోట్లకు చేరుకున్నాయని ఆదాయ పన్ను విభాగం గతంలో ప్రకటించింది.

# 165 లక్షల కోట్లకు చేరుకున్న అప్పులు

హైదరాబాద్, మార్చి 21, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అప్పులు ఒక ముఖ్యమైన అంశంగా ఉన్నాయి. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌తో కలిపి ఉన్న అప్పుల్లో తెలంగాణ వాటా రూ. 1.52 లక్షల కోట్లుగా నిర్ణయించబడింది. అప్పటి నుంచి వివిధ ప్రభుత్వాలు అభివద్ధి పనులు, సంక్షేమ పథకాల కోసం అప్పులు తీసుకుంటూ వచ్చాయి. 2023?24 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి సుమారు రూ. 15 లక్షల కోట్లుగా ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాలు సూచిస్తున్నాయి. అయితే, అప్పుల స్థాయి గురించి ఖచ్చితమైన సమాచారం రాష్ట్ర బడ్జెట్ ప్రకటనలు, కాగ్(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదికల ద్వారా తెలుస్తుంది. 2025?26 బడ్జెట్‌లో తెలంగాణ మొత్తం వ్యయం రూ. 3,04,965 కోట్లుగా ప్రకటించబడింది. ఇందులో అప్పుల గురించి స్పష్టమైన ప్రకటన చేశారు.2026 మార్చి నాటికి తెలంగాణ అప్పులు రూ.5,04,814 కోట్లకు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత 15 నెలల్లో రూ. 1.52 లక్షల కోట్ల అప్పు చేసింది.తెలంగాణ అప్పుల భారం ఒక వివాదాస్పద అంశంగా ఉంది. 2014లో విభజన సమయంలో రూ.1.52 లక్షల కోట్ల అప్పులతో ప్రారంభమైన రాష్ట్రం, 2025 మార్చి నాటికి రూ.5.04 లక్షల కోట్ల అప్పుల స్థాయికి చేరినట్లు చెబుతున్నారు. ఇందులో గత ప్రభుత్వం హయాంలో కాళేశ్వరం వంటి పెద్ద ప్రాజెక్టుల కోసం తీసుకున్న అప్పులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత 15 నెలల్లో రూ. 1.52 లక్షల కోట్లు అప్పుగా తీసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. అయితే, ఈ అప్పుల్లో ఎంత భాగం అభివద్ధికి, ఎంత సంక్షేమ పథకాలకు ఉపయోగపడిందనేది స్పష్టమైన లెక్కలు లేకుండా చర్చనీయాంశంగా ఉంది.ప్రతి నెలా రూ. 6,500 కోట్లు అప్పులు, జీతాల కోసం ఖర్చు చేయబడుతుందని, మిగిలిన రూ. 12,000 కోట్లు అభివృద్ధి మరియు ఇతర అవసరాలకు వినియోగించబడుతుందని అంచనా. అప్పులు ఎ ఈ?కలో 33?35% ఉండవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు, ఇది ఆర్థిక శాస్త్రపరంగా ఆమోదయోగ్యమైన స్థాయిలో ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో ఆదాయ వనరులు పెంచకపోతే భారంగా మారవచ్చు.2025?26 బడ్జెట్‌లో తెలంగాణ మొత్తం వ్యయం రూ.3,04,965 కోట్లుగా ప్రకటించబడింది. ఇందులో ఆరు గ్యారంటీలు (సంక్షేమ పథకాలు), విద్య, వైద్యం, వ్యవసాయం, మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వబడింది. రాష్ట్రం తన ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి రూ. 1 ట్రిలియన్ (సుమారు రూ. 83 లక్షల కోట్లు) స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. దీనికి ఐటీ, పారిశ్రామిక వద్ధి, మరియు వ్యవసాయ ఆధునీకరణ కీలకం కానున్నాయి.అప్పుల భారం: అప్పులు పెరుగుతున్నప్పటికీ, వాటిని సమర్థవంతంగా ఉపయోగించి ఆదాయ వనరులను పెంచడం ఒక సవాలు.సంక్షేమం యూ టఅభివృద్ధి: సంక్షేమ పథకాలకు భారీగా ఖర్చు చేస్తూ, అభివృద్ధి పనులకు నిధుల కొరత ఏర్పడకుండా సమతుల్యం చేయడం అవసరం.ప్రాంతీయ అసమానతలు: హైదరాబాద్ కేంద్రీకృత ఆర్థిక వృద్ధి ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి మందగించడం ఒక సమస్య.

# అగ్గిపెట్టెలో ఇమిడే చీరకు అబ్బురపడిన మిస్ వరల్డ్ .

సిరిసిల్ల,సిరిసిల్ల నేతన్న ప్రతిభకు మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా అబ్బురపడ్డారు. జిల్లా కేంద్రానికి చెందిన నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నేసిన అగ్గిపెట్టెలో ఇమిడే చీరను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు.ఇంత చిన్న అగ్గిపెట్టెలో అమరిన చీరను నేసిన నేతన్నను అభినందించారు. వివరాల్లోకి వెళితే 2025 మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం 2024 మిస్ వరల్డ్ పోటీలలో విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ అందాల భామ క్రిస్టినా హైదరాబాద్ సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కళాకారుల అద్భుత పనితీరును మిస్ వరల్డ్ క్రిష్టినాకు పరిచయం చేశారు. అందులో భాగంగా సిరిసిల్ల నేతన్నల ప్రతిభను ఖండాంతరాలకు వ్యాపింప చేసిన వెల్ది హరిప్రసాద్ తాను నేసిన చేనేతలను మిస్ వరల్డ్ కు చూపించారు. అద్భుత నైపుణ్యంతో నేసిన చేనేత వస్త్రాలను చూసిన మిస్ వరల్డ్ క్రిస్టినా నేతన్న పనితీరుకు మంత్రముగ్ధులయ్యారు.అగ్గిపెట్టెలో ఇమిడి చీరను ప్రత్యేకంగా తన భుజాలపై వేసుకొని ఫోటోలకు ఫోజులిచ్చారు. మిస్ వరల్డ్ సిరిసిల్ల చేనేతలను ప్రశంసించడం పట్ల నేత కళాకారుడు హరి ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. సిరిసిల్ల నేతన్నల కీర్తిని విశ్వవ్యాప్తం చేసే దిశగా మరిన్ని ఆవిష్కరణలను రూపొందిస్తానని హామీ ఇచ్చారు.

# ఎస్సీ వర్గీకరణతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

## 30 ఏళ్ళ వర్గీకరణ పోరాటానికి దారి చూపిన కాంగ్రెస్

,పెద్దపల్లి ప్రతినిధి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం, 11ఏళ్ళలో తెలంగాణకు బీజేపీ చేసిందేమిలేదని, సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్దత కల్పించి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల పెద్దపల్లి పట్టణం లోని చేకురాయి క్రాస్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా జెండా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాలు చేసిన పోరాటానికి దారిచూపిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ పేరు ప్రఖ్యాతులు గల 4 గురు న్యాయవాదులను నియమించి 7 గురు న్యాయమూర్తుల ధర్మాసనానికి బలమైన వాదనలు వినిపించి 6 గురు న్యాయమూర్తులు వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం తీర్పు వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగిందన్నారు. అందరినీ సమన్వయం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగం మేరకు రాష్ట్రంలో షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ద్వారా ఎస్సీలను 3 భాగాలుగా విభజించిన 15 శాతం రిజర్వేషన్లు వాటా తేల్చామని అన్నారు. 1930లో బ్రిటీష్ కాలంలో కుల గణన జరిగిందని, 95 ఏళ్ళ తర్వాత తెలంగాణలో బీసీ కులగణన నిర్వహించడం చారిత్రాత్మకమన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించారని తెలిపారు. బీసీ బిల్లును కేంద్రానికి పంపి పార్లమెంటులో చట్టబద్దత పొందేవరకు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ పోరాడాలని కోరారు. పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం తెలిపి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని హితవు పలికారు. 11 ఏళ్ళ పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమిలేదని విమర్శించారు. ఎన్డీయే పాలనలో దేశం ఆర్థికంగా దివాళ తీసిందని, మోడీ అసమర్థ పాలనకు ఇదే నిదర్శనమన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. నల్ల చట్టాల పేరుతో రైతులను ఢిల్లీ నడి ఒడ్డున కాల్చి చంపిన బీజేపీకి కాంగ్రెస్ పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1200 కోట్లు సన్నవడ్లకు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజక వర్గ రైతులకు రు.58.62 కోట్లు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించమని తెలిపారు. యువ వికాసం ద్వారా అర్హులైన యువతకు ఉపాధి కోసం సబ్సిడిపై రుణాలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పారదర్శకంగా పాలన చేస్తూ అభివృద్ధి, సంక్షేమం సాధిస్తుంటే బీఆర్ఎస్ నేత కేటీఆర్ కళ్ళు, చెవులు లేని గుడ్డి, చెవిటి వాడిలా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న యాసంగిలో కూడా గింజ కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, సన్న వడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు నిరంతరం కాల్వల వెంట తిరుగుతున్నామని, పొలాలు ఎండకుండా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తల కృషితోనే పార్టీకి మనుగడ ఉంటుందని యువ వికాసం పథకం ద్వారా అర్హులైన కార్యకర్తలకు సబ్సిడీ రుణాలు అందజేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వివరించారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, తిరుపతి రెడ్డి, నాయకులు గోపగాని సారయ్య గౌడ్, మస్రత్, బూశనవేణ సురేష్ గౌడ్, సందనవేన రాజేందర్, బండారి సునీల్, ఆరె సంతోష్, కడార్ల శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, జాని, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, సుధాకర్ రెడ్డి, నేత్తెట్ల కుమార్, గుజ్జుల కుమార్, ఆరగొండ రాజ్ కుమార్, రవీందర్, పరమేశ్వర్, దాసరి రాజేశం, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 1000 కోట్లతో వరంగల్ కార్పొరేషన్ బడ్జెట్

వరంగల్, మార్చి 21,)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) 2025?26 ఆర్థిక సంవత్సరానికి భారీ బడ్జెట్ ను ప్రతిపాదించింది. గతేడాది రూ.650.12 కోట్లతో గ్రేటర్ బడ్జెట్ పెట్టగా.. ఈసారి అంచనాలు భారీగా పెంచేసి రూ.1071.41 కోట్లతో ముసాయిదా బడ్జెట్ ప్రవేశ పెట్టారుఇందులో రూ.337 కోట్ల 38 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.728 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ 600 కోట్లు డిపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతాయని అంచనా వేశారు. ఈ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల, వర్ధన్నపేట, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.బల్దియా సొంత ఆదాయం ద్వారా వచ్చే 337 కోట్ల 38 లక్షల రూపాయలలో 100 కోట్ల రూపాయలు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది జీతభత్యాలు, 29 కోట్ల 92 లక్షల రూపాయలు పారిశుధ్య నిర్వహణకు వినియోగించనున్నారు. మరో 34 కోట్ల 30 లక్షల రూపాయలు విద్యుత్తు చెల్లింపులు, 33 కోట్ల 74 లక్షల రూపాయలు గ్రీన్ బడ్జెట్, 41 కోట్ల 5 లక్షల రూపాయలు ఇంజనీరింగ్ విభాగానికి కేటాయించారు. 21 కోట్ల 15 లక్షల రూపాయలు సాధారణ నిర్వహణకు, కోటి 40 లక్షల రూపాయలు టౌన్ ప్లానింగ్ కోసం, కోటి 50 లక్షల రూపాయలు డిజాస్టర్ రెస్పాన్స్ కొరకు కేటాయించారు.విలీన గ్రామాలు, బలహీనవర్గాలు నివసించే ప్రాంతాల్లోని స్లమ్ ఏరియాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.24 కోట్ల 77 లక్షలు, అలాగే ప్రజా సౌకర్యాల కల్పన, పార్కుల అభివృద్ధి, జంతువధ శాలలు, వీధి వ్యాపారులు, వెండింగ్ జోన్లు, ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు రూ. 10 కోట్ల 40 లక్షలు, వార్డుల వారీగా అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.39 కోట్ల 15 లక్షలు కేటాయించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రూ.187 కోట్ల స్టాంప్ డ్యూటీ ఫండ్స్ ను ముఖ్యమంత్రి మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా ఆ బడ్జెట్ పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రికల్ వర్కర్ల జీతభత్యాలు పెంచడానికి స్లమ్ ఏరియాల అభివృద్ధికి 1/3 బడ్జెట్ కేటాయించేందుకు తోడ్పడిందన్నారు.గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారని, రాష్ట్ర రెండో రాజధానిగా డెవలప్ చేస్తున్నారని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధిలో మనమంతా భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరాన్ని అన్నివిధాలా సుందరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో టెల్ పార్క్ , విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్టోమ్ వాటర్ డ్రైన్, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా వరంగల్ నగరాభివృద్ధికి అందరు సమష్టిగా కృషి చేయాలని కోరారు.గ్రేటర్ వరంగల్ పాలకవర్గం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యం గా ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన 13 విలీన గ్రామాలున్నాయని, వాటిని అభివృద్ధి పరిచేలా నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు




# ఐపీఎల్ హిస్టరీలోనే ఆర్‌సీబీ చెత్త రికార్డ్.. టాప్ 10లో ఏకంగా 4సార్లు..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఒ) 18వ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. దీని కోసం 10 ఫ్రాంచైజీ జట్లు తమ సన్నాహాలను పూర్తి చేశాయి. ఇటువంటి పరిస్థితిలో, రాబోయే ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు, ఏ జట్టు అత్యల్ప స్కోర్లను నమోదు చేశాయో ఇప్పుడు తెలుసుకుందాం..ఐపీఎల్ చరిత్రలో అత్యల్ప స్కోరు విరాట్ కోహ్లీ నాయకత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేరిట నమోదైంది. 2017 సీజన్‌లో ఖఖఖతో జరిగిన మ్యాచ్‌లో ఖీఅః జట్టు 9.4 ఓవర్లలో కేవలం 49 పరుగులకే ఆలౌట్ అయింది.ఐపీఎల్ చరిత్రలో అత్యల్ప స్కోరు విరాట్ కోహ్లీ నాయకత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేరిట నమోదైంది. 2017 సీజన్‌లో ఖఖఖతో జరిగిన మ్యాచ్‌లో ఖీఅః జట్టు 9.4 ఓవర్లలో కేవలం 49 పరుగులకే ఆలౌట్ అయింది.తర్వాత, రాజస్థాన్ రాయల్స్ కూడా ఈ జాబితాలో ఈ పేలవమైన రికార్డును కలిగి ఉంది. 2009 ఐపీఎల్ సీజన్‌లో, రాజస్థాన్ జట్టు ఆర్‌సీబీపై 15.1 ఓవర్లలో కేవలం 58 పరుగులకు ఆలౌట్ అయింది.రాజస్థాన్ పేరు కూడా మూడవ స్థానంలో ఉంది. 2023 ఐపీఎల్ సీజన్‌లో రాజస్థాన్ జట్టు మరోసారి ఆర్‌సీబీపై 10.3 ఓవర్లలో 59 పరుగులకే కుప్పకూలింది.ఢిల్లీ జట్టును క్యాపిటల్స్ అని పిలవకముందు డేర్ డెవిల్స్ అని పిలిచేవారు. 2017 ఐపీఎల్ సీజన్‌లో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు 13.4 ఓవర్లలో 66 పరుగులకు ఆలౌట్ అయింది.2017 సీజన్‌లోనే, ముంబై తర్వాత, మొహాలీ మైదానంలో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ (ఇప్పుడు పంజాబ్ కింగ్స్)తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ 17.1 ఓవర్లలో 67 పరుగులకే కుప్పకూలింది.ఈ జాబితాలో కేకేఆర్ పేరు ఆరో స్థానంలో ఉంది. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో, 2008లో తొలి సీజన్‌లోనే, కేకేఆర్ జట్టు ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 15.2 ఓవర్లలో 67 పరుగులకు ఆలౌట్ అయింది. ఇప్పటివరకు కేకేఆర్‌కి ఇదే అత్యల్ప స్కోరు.ఈ జాబితాలో ఆర్సీబీ పేరు మళ్ళీ నమోదైంది. 2022 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ జట్టు 16.1 ఓవర్లలో 68 పరుగులకు ఆలౌట్ అయింది. ఐపీఎల్ చరిత్రలో ఆర్సీబీకి ఇది రెండో అత్యల్ప స్కోరు.ఆర్‌సీబీ జట్టు ఐపీఎల్‌లో 10 అత్యల్ప స్కోర్‌లలో మూడోసారి కూడా చేరింది. 2019 ఐపీఎల్ సీజన్‌లో, చెన్నై మైదానంలో చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 17.1 ఓవర్లలో 70 పరుగులకు ఆలౌట్ అయింది.ఐపీఎల్ చరిత్రలో టాప్-10 అత్యల్ప స్కోర్లలో పంజాబ్ పేరు కూడా ఉంది. 2017 ఐపీఎల్ సీజన్‌లో పూణే సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ (పంజాబ్ కింగ్స్) జట్టు 15.5 ఓవర్లలో 73 పరుగులకు ఆలౌట్ అయింది. ఇది ఇప్పటివరకు ఈ జట్టు అత్యల్ప స్కోరుగా నమోదైంది.

# వీడు మొదలెట్టేసాడు భయ్యా! గ్లాస్ బ్రేక్ చేస్తూ ప్రత్యర్థులకు వార్నింగ్ ఇచ్చిన కావ్య కుర్రోడు!

ఎఖఒ 2025 ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్న కొద్దీ అన్ని జట్లు గట్టి ప్రాక్టీస్ చేస్తున్నాయి. మార్చి 22న ప్రారంభమైన ఈ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఖఖఖ, ఖీఅఃతో తలపడగా, మిగతా జట్లు కూడా తమ శిక్షణా సన్నాహాలను ముమ్మరం చేశాయి. ఈ క్రమంలోనే ఎఖఒ 2024 సీజన్‌లో అత్యంత దూకుడైన టాప్ ఆర్డర్ కలిగిన జట్టుగా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ూఖీఊ) ప్రాక్టీస్ సెషన్లు వార్తల్లో నిలుస్తున్నాయి. ూఖీఊ బ్యాటింగ్ యూనిట్ గడిచిన సీజన్‌లో 300+ పరుగుల మార్కును చేరుకోవాలని ప్రయత్నించిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఎఖఒ 2025లోనూ ఇదే ధోరణిని కొనసాగించాలని ఆరెంజ్ ఆర్మీ భావిస్తోంది. కొత్త సీజన్‌కు ముందుగా ూఖీఊ తన ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌లను ప్రారంభించింది. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది, అది స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ చుట్టూ తిరుగుతోంది.ూఖీఊ తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా షేర్ చేసిన ఓ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ వీడియోలో అభిషేక్ శర్మ తన శక్తివంతమైన షాట్లతో నెట్స్‌లో బౌలర్లను చిత్తు చేస్తున్నాడు. అయితే, ప్రాక్టీస్ సెషన్‌లో ఒక షాట్ ఎంతటి బలమైనదంటే, అది నేరుగా గాజు పలకను బద్దలుకొట్టింది. ఈ గాజు అసలు అగ్నిమాపక యంత్రం కోసం ఉద్దేశించిన ఫ్రేమ్‌లో ఉంది.కేవలం గాజు మాత్రమే కాదు, అతను తన బ్యాటింగ్ పవర్‌ను చూపిస్తూ పలు బ్యాట్‌లను కూడా విరిచాడు. దీనివల్ల అభిషేక్ శర్మ తన ఆటలో గట్టి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నట్లు కనిపిస్తోంది. ఈ సంఘటన సోషల్ మీడియాలో అభిమానులను ఆకర్షించింది, ూఖీఊ ఫ్యాన్స్ అతని షాట్లను ప్రశంసిస్తూ కామెంట్స్ చేస్తున్నారు.ఒక వైపు తన బ్యాటింగ్‌ను మెరుగుపరుచుకుంటున్న అభిషేక్ శర్మ, మరోవైపు బౌలింగ్‌పై కూడా దృష్టి పెడుతున్నాడు. ఎఖఒ 2024లో ూఖీఊ తన ప్రధాన స్పిన్నర్‌ను కోల్పోయినప్పటికీ, కొత్త సీజన్‌లో శర్మను ఆ స్పిన్ విభాగంలో ఉపయోగించుకోవాలని జట్టు యాజమాన్యం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.అయితే, అతని బౌలింగ్ ప్రాక్టీస్ ఇప్పటివరకు అంత ప్రభావవంతంగా లేనట్లు సమాచారం. ఇటీవలే ఇషాన్ కిషన్ అతనికి ఒక ఓవర్‌లో ఐదు ఫోర్లు బాదడం ఇందుకు ఉదాహరణ. అంతేకాదు, ఒక ప్రాక్టీస్ సెషన్‌లో, అభిషేక్ శర్మ తీసుకున్న నిర్ణయంపై అంపైర్‌తో వాగ్వాదం జరిగినట్లు కూడా కనిపించింది.




# రాజస్థాన్ రాయల్స్ సంచలన నిర్ణయం! కెప్టెన్‌గా చరిత్ర సృష్టించనున్న డైనమిక్ ఫినిషర్

ప్రారంభానికి కేవలం రెండు రోజుల ముందు, రాజస్థాన్ రాయల్స్ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ముంబైలో మార్చి 20న జరిగిన సమావేశంలో, రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం రియాన్ పరాగ్‌ను తమ తాత్కాలిక కెప్టెన్‌గా ప్రకటించింది. ప్రస్తుత కెప్టెన్ సంజు సామ్సన్ పూర్తి ఫిట్‌నెస్ సాధించేంత వరకు పరాగ్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. సంజు సామ్సన్ బ్యాటింగ్‌కు సిద్ధంగా ఉన్నప్పటికీ, వికెట్ కీపింగ్ చేసే స్థాయికి ఇంకా పూర్తి స్థాయిలో కోలుకోలేదని బీసీసీఐ డాక్టర్లు ప్రకటించారు. దీంతో, అతను ఎఖఒ 2025 ప్రారంభంలో ఒక స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్‌గా మాత్రమే జట్టుకు అందుబాటులో ఉంటాడు. రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం ఈ నేపథ్యంలో రియాన్ పరాగ్‌ను తాత్కాలిక కెప్టెన్‌గా నియమించేందుకు అంగీకరించిందిరియాన్ పరాగ్ ఈ నిర్ణయంతో ఎఖఒ చరిత్రలో అతి పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా నిలిచాడు. 23 ఏళ్ల పరాగ్ ఇప్పటివరకు రాజస్థాన్ రాయల్స్ తరఫున పలు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్‌గా అతని తొలి పరీక్ష మార్చి 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతుంది. తర్వాతి మ్యాచ్‌లు డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ (మార్చి 26), ఐదు సార్లు ఛాంపియన్స్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ (మార్చి 30) జట్లతో జరుగనున్నాయి.ఫిబ్రవరిలో ఇంగ్లాండ్‌తో జరిగిన ు20ఎ సిరీస్ ఐదవ మ్యాచ్‌లో, జోఫ్రా ఆర్చర్ వేసిన బంతి సంజు సామ్సన్ వేలికి బలంగా తాకింది. ఈ దెబ్బ కారణంగా అతను మైదానం విడిచి వెళ్లాల్సి వచ్చింది. అనంతరం బెంగళూరులోని ఃఅఅఎ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శస్త్రచికిత్స చేయించుకుని చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతని బ్యాటింగ్‌పై ఎటువంటి ప్రభావం పడలేదు, కానీ వికెట్ కీపింగ్, ఫీల్డింగ్‌కు పూర్తిగా సిద్ధం కాలేదు.సంజు సామ్సన్ పూర్తి ఫిట్‌నెస్ సాధించిన వెంటనే, అతను రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా తిరిగి పగ్గాలు చేపట్టనున్నాడు. అప్పటివరకు, రియాన్ పరాగ్ తన నాయకత్వ నైపుణ్యాలను నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ యువ కెప్టెన్ ఎలా రాణిస్తాడో అనేది ఎఖఒ అభిమానులకు ఆసక్తికరంగా మారింది.రాజస్థాన్ రాయల్స్ గత కొన్ని సీజన్లుగా మంచి ప్రదర్శన చూపిస్తున్నప్పటికీ, టైటిల్ గెలుచుకోవడం మాత్రం సాధ్యం కాలేదు. ఈసారి కొత్త వ్యూహాలతో బరిలోకి దిగుతున్న రాజస్థాన్ రాయల్స్, కొత్త కెప్టెన్ రియాన్ పరాగ్ నేతృత్వంలో ఎలా ఆడతారో చూడాల్సి ఉంది. తొలి మూడు మ్యాచ్‌లకు పరాగ్ కెప్టెన్సీ చేస్తాడని ప్రకటించినప్పటికీ, అతని ప్రదర్శన బట్టి, జట్టు మేనేజ్‌మెంట్ భవిష్యత్‌లో మరిన్ని నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.




# అదొక్కటి చేస్తే ఈసారి కూడా టైటిల్ మాదే - వరుణ్ చక్రవర్తి

రీసెంట్‌గా ఇంగ్లాండ్ టీ20, వన్డే సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుంగా రాణించిన వరుణ్ చక్రవర్తి.. ఇప్పుడు ఐపీఎల్ సమరానికి సిద్ధమవుతున్నాడు. తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేసే అతడు.. కేకేఆర్ తరఫున బరిలోకి దిగబోతున్నాడు. గత సీజన్ లోనూ కేకేఆర్ విజయంలో కీలకంగా వ్యవహరించిన అతడు.. ఈ సీజన్ లోనూ కీలకంగా వ్యవహరిస్తాడని అంతా ఆశిస్తున్నారు. ఐపీఎల్ 2025 ఓపెనింగ్ మ్యాచ్ లో కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో వరుణ్.. కేకేఆర్ విజయవకాశాలపై మాట్లాడాడు."ఇందులో ప్రత్యేకమైన కారణమంటూ ఏమీ లేదు. ఆయా మ్యాచ్‌ల పరిస్థితులు మాత్రమే నాకు వికెట్లు తీయడంలో సాయపడ్డాయి. ఆ మ్యాచ్‌లలో పరిస్థితులు మాకు పూర్తిగా అనుకూలంగా ఉండటంతో, నేను ఉత్తమ ఫలితాన్ని సాధించగలిగాను."""మా జట్టు బలంగా కనిపిస్తోంది. విజయానికి అవసరమైన వ్యూహాన్ని అర్థం చేసుకుని, ఉత్తమమైన ప్లేయింగ్ చీఎతో స్థిరమైన ప్రదర్శన ఇవ్వగలగడం చాలా కీలకం. మొదటి మూడు మ్యాచ్‌ల్లో మేం కోర్ సెట్ చేయగలిగితే, ఈ సీజన్‌లో మాకు విజయ అవకాశాలు మరింత మెరుగ్గా ఉంటాయి."గత సీజన్ తర్వాత చాలా మార్పులు జరిగాయి. భారత జట్టులో కూడా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. ఇప్పుడు ఈ ఏడాది ఎఖఒలో అడుగుపెడుతున్నారు. ఈ అనుభవాల ద్వారా ఏమైనా మార్పులు చేసుకున్నారా?"ప్రధానంగా నేను స్థిరతం (నిలకడగా రాణించడం) పెంచుకోవడంపై దృష్టి పెడుతున్నాను. ఎందుకంటే ఇది పూర్తిగా నేర్చుకోవడం చాలా కష్టమైన విషయం. దీని కోసం నేను నిరంతరం కష్టపడుతున్నాను. అంతేకాకుండా, కొన్ని కొత్త బంతులపై కూడా సాధన చేస్తున్నాను. అవి రాబోయే మ్యాచ్‌ల్లో మంచి ఫలితాన్ని ఇవ్వాలని ఆశిస్తున్నాను."




# శార్దూల్ ఠాకూర్‌కు కమ్‌బ్యాక్ ఆఫర్.. ఆ ప్లేయర్‌కు రీప్లేస్‌మెంట్‌గా!

ఐపీఎల్ 2025కు వేళైంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చేటు చేసుకుంది. ఐపీఎల్ 2025 కోసం జరిగిన మెగా వేలంలో అన్‌సోల్డ్‌గా మిగిలి పోయిన శార్దూల్ ఠాకూర్ కు... ఆదే అవకాశం వచ్చింది. ఇంతకీ అతడు ఏ జట్టుతో కలవనున్నాడు? ఎవరి స్థానంలో బరిలోకి దిగి ఆడనున్నాడు? వంటి విషయాలను తెలుసుకుందాం..చెన్నై సూపర్ కింగ్స్.. శార్దూల్ ఠాకూర్‌ను వేలంలోకి రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. కానీ అతడిని ఏ ఫ్రాంఛైజీ కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపలేదు. దీంతో అతడు అన్‌సోల్డ్‌గా మిగిలి పోవాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు అతడికి లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌లో గాయపడిన ఆటగాడి స్థానంలో రీప్లేస్‌మెంట్‌గా ఆడే ఛాన్స్ వచ్చింది.ఆ మధ్య లఖ్‌నవూ ప్లేయర్ మోహ్సిన్ ఖాన్ గాయపడ్డాడు. కానీ అతడు ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. దీంతో లఖ్‌నవూ యాజమాన్యం.. మోహ్సిన్ స్థానంలో శార్దుల్ ఠాకూర్‌ను జట్టులోకి తీసుకోవాలని నిర్ణయించుకుందట. అలానే మరో పేసర్ మయాంక్ యాదవ్ కూడా ఇంకా పూర్తిగా కోలుకోలేదని సమాచారం అందింది. అతడు ఐపీఎల్‌లో కొన్ని మ్యాచులకు దూరం కానున్నాడట."మా ఆటగాళ్లు గాయాల కారణంగా ఇబ్బంది పడుతున్నారు. కొందరేమో నేషనల్ క్రికెట్ అకాడమీలో ఉన్నారు. మరికొందరు ఫిజియోల పర్యవేక్షణలో ఉన్నారు. వారి గురించి ఇప్పుడే ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేం." అని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మెంటార్ జహీర్ ఖాన్ ఇటీవలే పేర్కొన్నాడు.కాగా, లఖ్‌నవూ తన తొలి మ్యాచ్ ను మార్చి 24న దిల్లీ క్యాపిటల్స్ తో ఆడనుంది. విశాఖపట్నం వైయస్ రాజశేఖర్ రెడ్డి క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ నిర్వహించనున్నారు. ఈ మ్యాచ్ కు శార్దూల్ ఠాకూర్ అందుబాటులో ఉంటాడని తెలిసింది.



# రోహిత్ శర్మకు సిరాజ్ ఘాటు సమాధానం!!

టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను రీసెంట్‌గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ఎంపిక చేయలేదన్న సంగతి తెలిసిందే. అందుకు గల కారణాన్ని కూడా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. పాత బంతితో సిరాజ్ ఎక్కువ ప్రభావం చూపలేకపోతున్నాడని రోహిత్ అన్నాడు. తాజాగా ఐపీఎల్ 2025 ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఈ విషయంపై సిరాజ్ కాస్త ఘాటుగానే స్పందించాడు."నేను గతంలో పాత బంతితో అత్యధిక వికెట్లు తీశాను. ప్రపంచంలోని టాప్ 10 ఫాస్టెస్ట్ బౌలర్స్‌లో ఒకడిని. నా ఎకానమి రేట్ కూడా లోగా ఉంది. నా గణాంకాలే నా ప్రదర్శన ఎలా ఉందో చెబుతాయి. నేను కొత్త బంతితో, పాత బంతితో.. రెండితోనూ బాగా రాణించాను. ప్రస్తుతం నాకు దొరికిన సమయంలో ఫిట్‌నెస్‌తో పాటు బౌలింగ్‌పై పూర్తి దృష్టి సారించాను. కొత్త బాల్ తో పాటు పాత బంతితోనూ ప్రాక్టీసింగ్ చేస్తున్నాను. అలానే నెమ్మది బంతులు, యార్కర్స్‌పై కూడా దృష్టి సారించాను. ఐపీఎల్ లో బాగా రాణించి, గుజరాత్ టైటాన్స్ కోసం టైటిల్ అందించడమే నా లక్ష్యం." అని సిరాజ్ చెప్పుకొచ్చాడు.ఛాంపియన్స్ ట్రోఫీ విజయం.. రోహిత్ శర్మకు ప్రమోషన్..!"ఛాంపియన్స్ ట్రోఫీ విజయం.. రోహిత్ శర్మకు ప్రమోషన్..!"ప్రస్తుతం సిరాజ్ అన్న మాటలు చర్చనీయాంశంగా మారాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో తనను ఎంపిక చేయకపోవడంపై వచ్చిన ఫ్రస్టేషన్‌ను.. అతడు ఐపీఎల్‌లో ఏ విధంగా చూపించి రాణిస్తాడో అని క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఈ ఐపీఎల్ 2005 సీజన్ కోసం జరిగిన మెగా వేలంలో సిరాజ్‌ను ఆర్సీబీ విడిచిపెట్టింది. దీంతో గుజరాత్ టైటాన్స్ సిరాజ్ ను 12.25 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ జట్టులో అత్యధిక ధరకు అమ్ముడుపోయిన రెండో ఆటగాడు సిరాజే కావడం విశేషం.

# సచిన్‌తో కలిసి వడాపావ్ తిన్న బిల్‌గేట్స్..

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ భారత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలువురు కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిశారు. తాజాగా మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌తో బిల్‌గేట్స్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ముంబై ఫేమస్ స్నాన్ వడాపావ్ (ఎజీటజీ ఖజీల)ను ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను బిల్‌గేట్స్ ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. 'పని చేయడానికి ముందు ఓ స్నాక్ బ్రేక్' అంటూ వీడియోకి క్యాప్షన్ ఇచ్చారు. ఈ వీడియోలో సచిన్, బిల్‌గేట్స్ ఇద్దరూ ఓ బెంచ్‌పై కూర్చొని వడాపావ్‌ను ఎంజాయ్‌చేస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇది చూసిన అభిమానులు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం ఆ వీడియోపై మీరూ ఓ లుక్కేయండి.



# పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?



ఒక ప్రాకృతిక ఆహారం, దీని వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తేలికైన ఆహారంగా గుర్తించబడుతూ, జీర్ణ వ్యవస్థను శుభ్రపరచడం, శరీరానికి తేమను అందించడం వంటి గుణాలను కలిగి ఉంటుంది. అయితే, కొందరు పొట్లకాయ తిన్న తర్వాత కొన్ని ఆహారాలను తినటం వల్ల అసౌకర్యాలు లేదా ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు పాల ఉత్పత్తులు పొట్లకాయను తిన్న వెంటనే పాలు లేదా పాలతో తయారైన పదార్థాలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు రావచ్చు. పొట్లకాయలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల పాలతో కలిసినప్పుడు అసౌకర్యం కలుగుతుంది. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" సిట్రస్ ఫ్రూట్స్ నిమ్మకాయ, సీతాఫలం, మామిడిపండు వంటి పండ్లు పొట్లకాయ తిన్న వెంటనే తీసుకోవడం మంచిది కాదు. ఈ ఆహారాలు పొట్లకాయ జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించి, అమ్లత్వాన్ని పెంచుతాయి. మాంసం – పెరుగు జీర్ణ సమస్యలతో బాధపడే వారికి పొట్లకాయ తిన్న వెంటనే మాంసం, పెరుగు తినడం ప్రమాదకరమని చెబుతారు. వీటిలో రుచికి ఉపయోగించే మసాలాలు పొట్లకాయలోని తేలికతను తగ్గిస్తాయి. పొట్లకాయ తిన్న తర్వాత మజ్జిగ లేదా అత్యంత పులుపు కలిగిన పదార్థాలు తినడం వల్ల గ్యాస్ సమస్యలు రావచ్చు. దీనివల్ల జీర్ణ వ్యవస్థకు ఇబ్బంది కలుగుతుంది. "హబీణజీతీ జూజీబితివనిబిబ: షుగర్ పేషెంట్స్‌కు ఈ ఫ్రూట్స్ యమ డేంజర్.. తినేముందు ఒక్కసారి ఆలోచించండి.." దుర్భాషలాడారంటూ కొడాలి నానిపై మహిళ ఫిర్యాదు ।బీ జీర్ణ సమస్యలు పొట్లకాయ తిన్న వెంటనే పైపైన గానీ, లోపల గానీ సమతుల్య ఆహారం తీసుకోకపోతే గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొన్ని ఆహారాలను పొట్లకాయతో కలిపి తింటే శరీరంలో రసాయన ప్రక్రియలు సమతుల్యత కోల్పోయి జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. పొట్లకాయ తక్కువ ఉష్ణోగ్రత కలిగిన ఆహారం కాబట్టి, దీని తర్వాత అధిక ఉష్ణోగ్రత కలిగిన ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేయదు. సురక్షితమైన ఆహార సూచనలు పొట్లకాయ తిన్న తర్వాత కొద్దిగా తేలికైన ఆహారం తీసుకోవాలి. పప్పు సారాలు, తక్కువ మసాలా ఉన్న కూరలు తీసుకోవడం ఉత్తమం, పొట్లకాయ తిన్న తర్వాత తక్కువగా నీరు తాగడం మంచిది. కానీ అధిక తేలికపాటి పిండిపదార్థాలు రోటీలు, ఉప్మా వంటి తేలికపాటి ఆహారాలు తినడం వల్ల శరీరానికి మంచి పోషణ దొరుకుతుంది. పొట్లకాయ తిన్న తర్వాత ఏ ఆహారాన్ని తినాలో, ఏది మానుకోవాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. శరీరంలో జీర్ణ ప్రక్రియల సమతుల్యతను ఉంచడం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. పై సూచనలు పాటించడం ద్వారా పొట్లకాయ తినడం వల్ల కలిగే పూర్తి ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు

# బియ్యం కడిగిన నీళ్ళు పారబోస్తున్నారా? ఇవి తెలుసుకోండి!


చాలామంది బియ్యం కడిగిన నీళ్లను పారబోస్తూ ఉంటారు. అయితే బియ్యం కడిగిన నీళ్లు పారబోయడం కంటే ఆ నీటిని ఉపయోగించుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్లల్లో బోలెడన్ని పోషకాలు ఉంటాయని ముఖ్యంగా బీ విటమిన్, ఈ విటమిన్, ఫాస్ఫరస్, పొటాషియంతో పాటు కొద్దిపాటి గంజి కూడా ఉంటుందని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్ళతో బోలెడు ప్రయోజనాలు బియ్యం కడిగిన నీళ్లను ఉపయోగించడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని, ఇది మన జుట్టుకు కూడా మంచి ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. మన ప్రధాన ఆహారమైన అన్నం వండేందుకు బియ్యాన్ని కడిగినప్పుడు ఆ కడిగిన నీటిని సహజంగా మనం పారబోస్తాము .అయితే అలా పారబోయకుండా ఆ నీటిని మళ్లీ మనం ఉపయోగించుకోవడం వల్ల లాభాలు చేకూరుతాయి. "నిత్యం యవ్వనంగా, అందంగా ఉండాలంటే ఇవి గుప్పెడు తినండి" జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ముఖ్యంగా మన జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ఉపయోగపడతాయి.బియ్యం కడిగిన నీళ్లల్లో ఉండే అమైనో ఆమ్లాలు, విటమిన్లు, ఖనిజాలు మన జుట్టు సంరక్షణకు ఎంతగానో దోహదం చేస్తాయి. శుభ్రంగా తల స్నానం చేసిన తర్వాత జుట్టు పైన బియ్యం కడిగిన నీళ్లను పోసి మసాజ్ చేసుకుంటే అందులో ఉండే పోషకాలు మన జుట్టు కుదుళ్ళకు అందుతాయి. దీనివల్ల జుట్టు ఊడిపోవడం, చిట్లిపోవడం, సున్నితంగా మారడం వంటి సమస్యలు తగ్గుతాయి. చర్మ ఆరోగ్యం కోసం బియ్యం కడిగిన నీళ్లు అంతేకాదు మన జుట్టు కూడా నిగారింపును సొంతం చేసుకుంటుంది. బియ్యం కడిగిన నీళ్లలో ఇనోసిటాల్, ఫిట్కి ఆసిడ్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మన చర్మాన్ని మృదువుగా మెరిసేలా చేస్తాయి. ముఖ్యంగా చర్మం రక్షించి తేమను ఇచ్చి చర్మం వాపును తగ్గిస్తాయి చర్మానికి



బియ్యం కడిగిన నీళ్లు ఎంతో మంచిది. ఇక బియ్యం కడిగిన నీళ్లను మరిగించి వాటిని తాగితే అవి మన జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి మలబద్దకాన్ని అజీర్తిని నివారిస్తాయి. బియ్యం కడిగిన నీళ్లతో ఆరోగ్య ప్రయోజనాలిలా బియ్యం కడిగిన నీళ్లలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. ఈ నీటిని మరిగించి తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కాబట్టి బరువు తగ్గడానికి కూడా ఇది దోహదం చేస్తుంది. బియ్యం కడిగిన నీళ్లు గుండె ఆరోగ్యానికి మంచి చేస్తాయి. రక్తపోటును తగ్గిస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి కూడా ఉపయోగపడతాయి. మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తాయి. ఇంతకుముందు అన్నాన్ని వండేటప్పుడు గంజిని వార్చి ఆ గంజిని తాగే వాళ్ళు. గంజిని తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన శక్తి రావడమే కాక ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగేవి.

# అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!

ప్రస్తుతం చాలామంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య హైబీపీ. ప్రపంచంలో సగానికి పైగా జనం హైబీపీతో బాధపడుతున్నారు. మన జీవనశైలి విధానం, విపరీతమైన పని ఒత్తిడి, మన ఆహారపు అలవాట్లు వెరసి చాలామంది హై బీపీ బారిన పడుతున్నారు. హై బీపీ కారణంగా గుండె జబ్బులు, మూత్రపిండాలు దెబ్బ తినడం, పక్షవాతం వంటి అనేక సమస్యలతో ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారు. హై బీపీ ఉన్నవారు జాగ్రత్త ఇక హై బీపీ ని తగ్గించుకొని నార్మల్ గా జీవించాలంటే డాక్టర్లు సూచించిన మందులు వాడడంతో పాటు మన జీవనశైలిని కచ్చితంగా మార్చుకోవాలి. హైబీపీ ని కంట్రోల్ చేసుకోవడానికి మన ఆహారపు అలవాట్ల విషయంలో కూడా జాగ్రత్తలు వహించాలి. మరి హై బీపీ ఉన్నవారు ఆహారం విషయంలో మార్చుకోవాల్సిందేమిటి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" హై బీపీ తగ్గించే ఆహారాలు హై బీపీ తో బాధపడేవారు ఉప్పు, కారాన్ని చాలా తక్కువ తినాలి. మసాలా ఫుడ్ కూడా ఎక్కువ తినకూడదు. హై బీపీ ఉన్నవారు బీపీ కంట్రోల్ లో ఉంచుకోవాలంటే ఆహార నియమాలను తప్పనిసరిగా పాటించాలి. బీపీని కంట్రోల్ చేసేందుకు ఉపయోగపడే కొన్ని ఆహారాలను తినడం ఎంతో మంచిది. పొటాషియం ఎక్కువగా ఉన్న ఆహారాలతో బీపీ కంట్రోల్ ఇక అటువంటి ఆహారాలలో పండ్లు కీలక భూమిక పోషిస్తాయి. అరటి పండ్లు కివి పండ్లు బ్లూబెర్రీ, బత్తాయిలు, కమలాలు, నారింజ పండ్లు, అవకాడో, బీట్రూట్, పాలకూర, వైట్ బీన్స్, వెల్లుల్లి, సాల్మన్ చేప, ఓట్స్ ఇలా అనేక ఆహారాలు మన హైబీపీని నియంత్రించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. పొటాషియం ఎక్కువగా ఉన్న పదార్థాలను తీసుకుంటే మన బీపీ కంట్రోల్ లోకి వస్తుంది.




# వేగంగా తింటున్నారా..? జరిగేది ఇదే..!



వేగంగా ఆహారం తినడం అనేది చాలామందిలో కనిపించే అలవాటు. అయితే ఈ అలవాటు శరీరంలో అనేక సమస్యలను కలిగిస్తుంది. వేగంగా తినడం వల్ల కలిగే కొన్ని ప్రధాన సమస్యలు.వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. ఇది మన శరీరాన్ని అనేక రకాలుగా ప్రభావితం చేస్తుంది. వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే ప్రధాన నష్టాలు: వేగంగా తిన్నప్పుడు మనం ఎక్కువగా గాలిని మింగుతాము. ఇది అజీర్తి, గ్యాస్, అధిక ఆమ్లత్వం వంటి సమస్యలకు దారితీస్తుంది. వేగంగా తినడం వల్ల మనం ఎప్పుడు పూర్తిగా తిన్నామో గ్రహించలేము. దీని వల్ల మనం అవసరమైన దానికంటే ఎక్కువగా తింటాము, ఫలితంగా బరువు పెరుగుతాము. వేగంగా తినడం వల్ల మన గుండె రేటు పెరుగుతుంది. " అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!" ఇది గుండె జబ్బులకు దారితీసే అవకాశం ఉంది. వేగంగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇది డయాబెటిస్‌కు దారితీసే ప్రమాదాన్ని పెంచుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం గొంతులో ఇరుక్కోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం సరిగ్గా నమిలకుండా ఉంటుంది. దీని వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు సరిగ్గా లభించవు. వేగంగా తినడం వల్ల కలిగే ఇతర నష్టాలు: మానసిక ఒత్తిడి నిద్రలేమి చర్మ సమస్యలు జుట్టు రాలడం వేగంగా తినకుండా ఉండడానికి చిట్కాలు: ప్రతి నోటికొక ముద్ద మాత్రమే తీసుకోండి.ఆహారాన్ని బాగా నమిలి తినండి.ఆహారం తింటున్నప్పుడు చుట్టూ ఉన్న వారితో మాట్లాడకుండా ఉండండి. ఆహారం తినేటప్పుడు మీరు తినే ప్రతి ముద్దను ఆస్వాదించండి.ఆహారం తినే ముందు మరియు తరువాత నీరు తాగండి.చిన్న చిన్న భోజనాలు చేయండి. "ఊఎటవతీజీఎజీట: ఆ హోటళ్లు, రెస్టారెంట్లలో తింటే.. డైరెక్ట్ గా అక్కడికే..!" ముగింపు: వేగంగా తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే నెమ్మదిగా మరియు ఆనందంగా ఆహారం తినడం అలవాటు చేసుకోవాలి. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే తప్పకుండా వైద్యుడిని సంప్రదించండి.

## గుడ్డు మరియు చికెన్‌లో ఏది బెస్ట్.. పోషకాలు, ఆరోగ్య బెనిఫిట్స్ తెలుసుకోండి


పిల్లల నుంచి పెద్దల వరకు రోజువారీ ఆహారంలో కోడిగుడ్లు, చికెన్ ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఆరోగ్యం కోసం రోజుకో గుడ్డు తీసుకుంటూ, ఆదివారం వస్తే చికెన్ తప్పనిసరిగా ఉండేలా చూసుకునేవారు కోకొల్లలు. ఈ రెండూ కోడికి సంబంధించినవే కాగా ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. మరి వీటిలో ఏది తినడం మంచిదో తెలుసుకుందాం. చికెన్ మరియు గుడ్లలో విటమిన్లు మరియు మినరల్స్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ రెండింటినీ తగినంత పరిమాణంలో తినడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణను ప్రోత్సహిస్తాయి. బరువు తగ్గడంతో పాటు వెయిట్ నిర్వహణలో సహాయపడతాయి. హృదయారోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి. "రాగి సంగటిని నాటు కోడితో కలిపి తింటున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి"



పోషకాహార నిపుణుల ప్రకారం ఈ రెండింటినీ పోల్చి చూస్తే.. 100 గ్రాముల చికెన్‌లో 30 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అదే ఉడికించిన గుడ్లలో అయితే 12.6 గ్రాములు మాత్రమే ఉంటుంది. చికెన్ మరియు గుడ్డు రెండూ కూడా పూర్తిస్థాయి ప్రొటీన్లు కలిగిన ఆహారపదార్థాలుగా ప్రసిద్ధి చెందాయి. అయినప్పటికీ గుడ్డుతో పోలిస్తే చికెన్ లో వీటి పరిమాణం ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటిలో శరీరానికి అవసరమైన 9 అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి ప్రోటీన్ సంశ్లేషణలో సహాయపడతాయి. చికెన్ మరియు గుడ్లు రెండూ కూడా మొక్కల ప్రోటీన్‌ల కంటే మెరుగ్గా జీర్ణమవుతాయి. ప్రతిరోజూ తప్పనిసరిగా తినాల్సిన పోషకాలుగా వీటిని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఇవి కండరాలను నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, హార్మోన్లు మరియు న్యూరోట్రాన్స్‌మిటర్‌లను సృష్టించడంలో సహాయపడతాయి. గుడ్డు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉన్నప్పటికీ చికెన్ జీర్ణం అయ్యేందుకు ఎక్కువ సమయం పడుతుంది. గుడ్లు 97 శాతం, చికెన్ 94 శాతం చొప్పున డైజెస్ట్ అవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనర్థం చికెన్ కంటే గుడ్లు అమినో యాసిడ్‌లను ఎక్కువగా ఉపయోగించగలవు. చికెన్ తీసుకోవడం ద్వారా ః విటమిన్లు మరియు ఐరన్ వంటి పోషకాలు శరీరానికి సమృద్ధిగా అందుతాయి. ఇక గుడ్లు కేవలం ప్రోటీన్స్ మాత్రమే కాకుండా ః12 మరియు కోలిన్ వంటి ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలకు నిలయం. రెండూ ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు గుడ్లు దురం పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

## ఎలుకల బెడదను తగ్గించే మొక్కలు.. ఇవి ఇంట్లో పెంచుకుంటే?

ఎలుకలు మన నివాసాలలో , పంటలలో కీటకాలు, వ్యాధులను వ్యాప్తిచేస్తాయి. దీని వల్ల మన ఆరోగ్యాన్ని, ఆస్తికి హాని కలిగిస్తాయి. ఎలుకలను నివారించడానికి మార్కెట్లో సులభంగా దొరికే రసాయనాలను ఉపయోగించడం సాధారణమైనదే. కానీ అవి ఆరోగ్యానికీ, పర్యావరణానికీ హానికరం. అందుకే సహజ పద్ధతులు, ముఖ్యంగా కొన్ని వాసనలతో ఎలుకలను ఆకర్షించకుండా, తరిమి కొట్టే మొక్కలను ఉపయోగించడం ఉత్తమమైన పద్ధతి. 1. పుదీనాపుదీనా వాసన ఎలుకలకు అసహ్యంగా ఉంటుంది. పుదీనాలో ఉండే వాసన ఎలుకలను తట్టుకోలేరు. ఈ మొక్కలను ఇంటి పరిసర ప్రాంతాల్లో పెంచడం లేదా పుదీనా ఆకులను ఎక్కడ ఎలుకలు ఎక్కువగా కనిపిస్తాయో ఆ ప్రదేశంలో ఉంచడం ద్వారా ఎలుకలను తరిమి పెట్టవచ్చు. అలాగే, పుదీనా నూనెను కూడా నీటిలో కలిపి స్ప్రే చేయడం ద్వారా వాసనను కొనసాగించవచ్చు."పేరు గొప్ప ఊరు దిబ్బ..2. లావెండర్‌లావెండర్‌కున్న సువాసన ఎలుకలకు అస్సలు నచ్చదు. ఇంట్లో లావెండర్ మొక్కలను పెంచితే ఎలుకల సమస్య నుంచి బయటపడవచ్చు. రోజ్‌మేరీ వాసన ఎలుకలకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. ఇంట్లో రోజ్‌మేరీని నాటితే ఎలుకలు ఉండవు. నిమ్మగడ్డి వాసన తాజాగా ఉంటుంది. ఈ వాసన అంటే ఎలుకలకు అస్సలు నచ్చదు. నిమ్మగడ్డి మొక్కలను ఇంట్లో ఉంచితే ఎలుకల బెడద తప్పుతుంది. 3. కృష్ణతులసికృష్ణతులసి, మన సంస్కృతిలో పవిత్రమైన మొక్కగా ప్రాముఖ్యత పొందినది. ఇది శక్తివంతమైన వాసన కలిగినందువల్ల ఎలుకలకు నచ్చదు. ఇంటి ముందర లేదా తోటలో కృష్ణతులసి మొక్కలను పెంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. ఈ మొక్కల నుంచి వచ్చే సహజ వాసన ఎలుకలను తరిమే శక్తిని కలిగి ఉంటుంది. 4. నీలగిరినీలగిరి మొక్క వాసన కూడా ఎలుకలకు ఇష్టపడే వాసనం కాదు. నీలగిరి నూనెను నీటిలో కలిపి ఎలుకలు ఉండే ప్రాంతంలో పిచికారీ చేయడం, లేదా నీలగిరి ఆకులను ఉంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. దీనిలో ఉండే వాసన అనేక జంతువులను దూరంగా ఉంచుతుంది.




# సీనియర్ హీరోని ఫాలో అవుతున్న నితిన్



ఈ రోజుల్లో సినిమా ఆడియన్స్ వరకు వెళ్లాలంటే ప్రమోషన్స్ చాలా కీలకంగా మారాయి. అయితే ఏదో టీమ్ మొత్తం కలిసి ఒక ఇంటర్వ్యూ చేసి యూట్యూబ్ లో రిలీజ్ చేస్తే ఇప్పుడు ప్రేక్షకులు చూడటం లేదు. సినిమా లానే ప్రమోషన్స్ కూడ కొత్తగా ఉండాలనుకుంటున్నారు. దీంతో సినిమాను ప్రమోట్ చేయడం చిత్ర యూనిట్ కు పెద్ద సవాలుగా మారింది. సినిమాపై బజ్ ను పెంచడం దగ్గర నుంచి అందరూ మూవీ గురించి మాట్లాడుకుని ఆడియన్స్ ను థియేటర్ల వరకు రప్పించేవి ప్రమోషన్సే. బాక్సాఫీస్ ఓపెనింగ్స్ విషయంలో కూడా ప్రమోషన్స్ కీలక పాత్ర పోషిస్తుండటంతో చిన్న సినిమా నుంచి పెద్ద సినిమా వరకు ప్రతీ ఒక్కరూ తమ మూవీ ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటూ సినిమాను ప్రమోట్ చేస్తున్నారు. సినీ ఇండస్ట్రీలో 40 ఏళ్లుగా అగ్ర హీరోగా కొనసాగుతున్న వెంకటేష్ సైతం రీసెంట్ గా తన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ప్రమోషన్స్ లో చురుగ్గా పాల్గొని ప్రమోషన్స్ అనేవి సినిమా సక్సెస్ పై ఎలాంటి ఇంపాక్ట్ చూపుతాయో తెలియచేశారు. కేవలం ప్రమోషన్స్ వల్లే సంక్రాంతికి వస్తున్నాం సూపర్ హిట్ నుంచి భారీ బ్లాక్ బస్టర్ అయిందని చెప్పొచ్చు. ఇప్పుడు వెంకటేష్ ను చూసి టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ కూడా అదే దారిలో వెళ్తున్నాడు. రియల్ లైఫ్ లో చాలా రిజర్వ్ గా ఉండే నితిన్ తన తాజా చిత్రం రాబిన్‌హుడ్ ప్రమోషన్స్ కోసం తెగ కష్టపడుతున్నాడు. ఎప్పుడూ లేదని కాలేజ్ టూర్లు, మాల్స్ కు వెళ్లడం, వివిధ ఈవెంట్స్ కు వెళ్లడం, ఆఖరికి స్టేజ్ పై డ్యాన్సులు కూడా చేస్తున్నాడు. వెంకటేష్ లానే చిత్ర యూనిట్ తో కలిసి నితిన్ ఫన్నీ ఇంటర్వ్యూలు, పాడ్ కాస్ట్‌లు చేస్తూ ప్రమోషన్స్ ద్వారా కూడా మంచి ఫన్ అందిస్తున్నాడు. మరి వెంకీ దారిలో వెళ్తున్న నితిన్ కు, ఆయన లానే ఆ స్థాయి సక్సెస్ దక్కుతుందా లేదా అనేది తెలియాలంటే రాబిన్ హుడ్ రిలీజ్ వరకు ఆగాల్సిందే. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన రాబిన్ హుడ్ మూవీలో శ్రీలీల హీరోయిన్ గా నటించగా మార్చి 27న మూవీ ప్రేక్షకుల ముందుకొస్తుంది.



# యూకే పార్లమెంట్ లో 'చిరు' గౌరవం



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తన తిరుగులేని ముద్ర వేసిన మెగాస్టార్ చిరంజీవికి యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంట్‌లో అరుదైన గౌరవం లభించింది. ఆయన హౌస్ ఆఫ్ కామన్స్‌లో ప్రతిష్టాత్మకమైన జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. నాలుగున్నర దశాబ్దాల పాటు సాగిన తన సినీ ప్రయాణంలో చిరంజీవి చేసిన విశేషమైన కృషికి, సమాజానికి అందించిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం ఆయనకు లభించింది. మెగాస్టార్ చిరంజీవికి యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంట్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో ప్రతిష్టాత్మకమైన జీవితకాల సాఫల్య పురస్కారం లభించింది. నాలుగున్నర దశాబ్దాల కెరీర్‌లో సినిమా , సమాజానికి ఆయన చేసిన విశేషమైన కృషికి గాను చిరంజీవి ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని యూకే లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా నిర్వహించారు. ఎంపీలు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ , ఇతరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు , వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిరంజీవి ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యుత్తమ దశను ఆస్వాదిస్తున్నారు, వరుసగా అనేక పురస్కారాలు, అవార్డులు ఆయనను వరిస్తున్నాయి. గత ఏడాది చిరంజీవి అనేక ప్రతిష్టాత్మకమైన మైలురాళ్లను చేరుకున్నారు. ఇందులో గిన్నిస్ వరల్డ్ రికార్డ్, ఏఎన్ఆర్ జాతీయ అవార్డు, ఐఫా అవుట్‌స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా గౌరవం వంటివి ఉన్నాయి. చిరంజీవి తన అద్భుతమైన పనితనంతో ఇప్పటికే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. ఆయన 156 సినిమాలు, 537 పాటలు , 24,000 డాన్స్ స్టెప్పులు వేశారు.. అంతేకాకుండా, ఆయన భారతదేశపు రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మ విభూషణ్‌ను కూడా అందుకున్నారు. చిరంజీవి తదుపరి చిత్రం విశ్వంభర. ఆయన అనిల్ రావిపూడితో ఒక సినిమా , శ్రీకాంత్ ఓదెలతో మరొక సినిమాలో కూడా నటిస్తున్నారు. ఇలా వరుస విజయాలు, గౌరవాలతో చిరంజీవి తన కెరీర్‌లో స్వర్ణయుగాన్ని ఆస్వాదిస్తున్నారు.


# యంగ్ టైగర్ ఎన్టీఆర్ 100మందితో వార్!'



: 'ఒక్కొక్కడిని కాదు షేర్ ఖాన్..వంద మందిని ఒకేసారి పంపించు..లెక్క తక్కువ కాకుండా చూస్కో'! అంటూ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'మగధీర'లో ఓ భారీ డైలాగ్ గుర్తే. ఆ భారీ యాక్షన్ సినిమాకే హైలైట్ గా నిలుస్తుంది. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ లో అలాంటి యాక్షన్ సీన్ ఇంత వరకూ ఏ హాలీవుడ్ మేకర్స్ కూడా ట్రై చేయలేదు. తొలిసారి రాజమౌళి 'మగధీర'లో భారీ ఫైట్ తో అప్పట్లో సంచలనం అయ్యారు. తాజాగా 'వార్ -2' లో కూడా యంగ్ టైగర్ ఎన్టీఆర్ పై అలాంటి భారీ యాక్షన్ సన్నివేశం ఒకటుందని తెలుస్తోంది. సముద్రంలోని ఓడపై తారక్ వంద మందిని మట్టి కరిపించే యాక్షన్ ఫైట్ ఒకటుంది. ఇందులో ఒకేసారి వంద మంది మీద పడితే తారక్ ఎలా ప్రతిఘటించాడు? అన్నది ఆద్యంతం ఆస క్తికరంగా మలిచినట్లు తెలుస్తుంది. తారక్ మాస్ ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకునే ఆయాన్ ముఖర్జీ ఇంత పెద్ద భారీ ఫైట్ డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ంశ్రీబనీ ఖీవజీట - సూపర్ స్టార్ స్ఫూర్తితోనే ఆ సీన్ ను తీశా సముంద్రంలో జరిగే ఈ ఫైట్ సినిమాకే హైలైట్ గా నిలుస్తుందంటున్నారు. ఇందులో తారక్ నెగిటివ్ టచ్ ఉన్న రోల్ పోషిస్తున్నట్లు ఇప్పటికే ప్రచారంలో జరుగుతోంది. బాలీవుడ్ మీడియాలో అయితే విలన్ పాత్ర పోషిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. తారక్ గత చిత్రం 'దేవర' పాన్ ఇండియా లో బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. అందులో భారీ యాక్షన్ సన్నివేశాలెన్నో ఉంటాయి. తారక్ జాలర్లతో తలపడే సన్నివేశాలు పీక్స్ లో ఉంటాయి. తెలుగు ప్రేక్షకుల్లో తారక్ మాస్ ఇమేజ్ ఆధారంగా కొరటాల వాటిని డిజైన్ చేసాడు. ఆయాన్ ముఖర్జీ 'వార్ -2'లో ఇలాంటి భారీ యాక్షన్ సీక్వెన్స్ కి స్ఫూర్తి కొరటాల అన్న సందేహం తెరపైకి వస్తోంది. ఇటీవలే 'వార్ 2' షూటింగ్ ముగించుకుని తారక్ హైదరాబాద్ కి చేరుకున్న సంగతి తెలిసిందే.




# అది చూసి ఎట్రాక్ట్ అయ్యానని... చైతన్యతో పరిచయం..



డిసెంబర్ లో పెళ్లి చేసుకుని ఒకటైన అక్కినేని నాగ చైతన్య, శోభిత ధూళిపాళ రీసెంట్ గా వోగ్ కు ఇంటర్వ్యూ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ ఇంటర్వ్యూలో శోభిత ఎన్నో విషయాలను రివీల్ చేసింది. చైతన్యను కలవకముందు తాను ముంబైలోనే సెటిల్ అవాలనుకున్నట్టు, ఫిల్మ్ ఇండస్ట్రీకి సంబంధించిన వ్యక్తితో రిలేషన్ లోకి వెళ్లకూడదనుకున్నట్టు తెలిపింది. కానీ చైతన్యను కలిశాక తన ఆలోచనా దృక్పథం మొత్తం మారిపోయిందని శోభిత చెప్పింది. చైతూ ఎంతో బ్యాలెన్డ్స్ గా,చాలా క్లియర్ మైండ్ తో ఉంటాడని చెప్పిన శోభిత, చైతూని కలిసేవరకు అతను అంత డౌన్ టూ ఎర్త్ పర్సన్ అని తనకు తెలియదని, అతని వినయం చూసి షాకయ్యానని చెప్తోంది. ఏ పనినైనా చైతూ 100% చేస్తాడని శోభిత ఈ సందర్భంగా తెలిపింది. చేసే పనిలోనే చైతన్య తన ఆనందాన్ని వెతుక్కుంటాడని, దాదాపు రెండు గంటల పాటూ తన బైక్ ను తానే క్లీన్ చేసుకుంటాడని, అది అతనికి ఎంతో ఆనందాన్నిస్తుందని శోభిత తెలిపింది. జీవితంలో ఎన్నో సంఘటనలను ఎదుర్కొన్న చైతూ అందులో నుంచి కూడా పాజిటివ్ కోణాన్నే చూస్తాడని భర్త గురించి శోభిత చెప్పుకొచ్చింది. అంతేకాదు, సక్సెస్ వచ్చినా ఫెయిల్యూర్ వచ్చినా చైతూ ఎప్పుడూ ఒకేలా ఉంటాడని, తాను చేసిన సినిమా సక్సెస్ అయితే ఎగిరి గంతేయడం, ఫ్లాప్ అయితే మూడీగా ఉండటం లాంటివేవీ చేయడని, కస్టడీ ఫెయిల్ అయినప్పుడు చైతూ ఎలా ఉన్నాడో, తండేల్ బ్లాక్ బస్టర్ అయినప్పుడు కూడా తాను అలానే ఉన్నాడని అంటోంది.ఇవన్నీ పక్కనపెడితే అసలు చైతన్య, శోభిత మధ్య పరిచయం ఎలా ఏర్పడిందనే విషయాన్ని కూడా ఆమె బయటపెట్టింది. ఒకరోజు తాను ఆస్క్ మీ ఎనీథింగ్ సెషన్ చేస్తున్నప్పుడు తాను నాగచైతన్య ను ఎందుకు ఫాలో అవడం లేదని ఓ నెటిజన్ అడిగాడట.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**